## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاَنۡذِرۡ بِهِ الَّذِيۡنَ يَخَافُوۡنَ اَنۡ يُّحۡشَرُوۡۤا اِلٰى رَبِّهِمۡ لَيۡسَ لَهُمۡ مِّنۡ دُوۡنِهٖ وَلِىٌّ وَّلَا شَفِيۡعٌ لَّعَلَّهُمۡ يَتَّقُوۡنَ ○

**అనువాదం:** తమ ప్రభువు వైపునకు ఏకము చేయబడుదురని భయపడు వారికి దీని (ఖుర్ఆన్ ) ద్వారా నీవు భయపెట్టుము. దీని (ఖుర్ఆన్)కి తప్ప వారికి సంరక్షకుడు గాని, మధ్యవర్తిగాని ఎవడుండడు. వారు అల్లాహ్ ధర్మమును అనుసరించుటకు (భయపెట్టుము).

**(అన్ఆమ్: 52).**


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَكُمُ اللّٰهُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి: **7**

సంచిక : **23**

వార్షిక చందా 575/-రూ॥

**09 జూన్ 2022 క్రీ, శ. 08 జుల్ ఖాయిదహ్ 1443 హి,ఖ. 09 ఏహ్సాన్ 1401 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

**తన విజ్ఞత, వివేకాలు లేదా తన సిరి సంపదలపై గర్వించువాడు మూర్ఖుడు. ఎందుకనగా ఇవన్నియు అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలే. మానవుడు ఎక్కడి నుండి తెచ్చాడు?.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశములు:-**

నిజమైన విషయమేమనగా **ఖులిఖల్ ఇన్సాను జయీఫా** (నిసా:29) మానవుడు బలహీన ప్రాణుడు. అల్లాహ్ తాలా దయానుగ్రహాలు లేనిచో మానవుని ఉనికియే లేదు. అతని ఉనికి, అతని పెంపకం, అతని జీవన సామాగ్రి అన్నియు అల్లాహ్ తాలా అనుగ్రహంపైనే ఆధారపడి యున్నవి. తన విజ్ఞత, వివేకాలు లేదా తన సిరి సంపదలపై గర్వించువాడు మూర్ఖుడు. ఎందుకనగా ఇవన్నియు అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాలే. మానవుడు ఎక్కడి నుండి తెచ్చాడు?. మానవుడు తన బలహీనతలను, శక్తిహీనతలను పూర్తిగా గుర్తుంచుకోవడం, జ్ఞప్తికి తెచ్చుకోవడం దుఆల కోసం చాలా అవసరం. అతడు నెమ్మది నెమ్మదిగా తన బలహీనతలపై దృష్టి సారించినా కొద్దీ అదే స్థాయిలో అతడు దేవుని సహాయ సహకారాలకు అర్హుడవుతూ ఉంటాడు. ఆ కారణంచేతనే అతనిలో దుఆ చేయాలనే ఒక బలమైన ఉత్సాహం పొంగిపొర్లుతూ ఉంటుంది. ఏ విధముగానైతే మానవుడు ఏదేని ఒక సమస్యలో చిక్కుకున్నచో లేదా ఏదైన బాధకు, కష్టానికి గురైనచో గట్టి గట్టిగా అరుస్తుంటాడు, పిలుస్తుంటాడు. మరియు ఇతరుల నుండి సహాయంను ఆర్జించుతుంటాడో అదే విధముగా అతడు తన బలహీనతలు, పొరపాట్లపై దృష్టిని కేంద్రీకరించినచో తనకు తానుగా ఎల్లప్పుడు దైవసహాయంను ఆర్జించువాడిగా గుర్తించబడుతాడు. ఫలితముగా అతని ఆత్మ పూర్తి ఉత్సాహంతో, బాధతో, తల్లడిల్లుచూ దేవుని ఆస్థానంలో మోకరిల్లుతుంది. ఏడుస్తుంది. ఆపై ఓనా సంరక్షకుడా! ఓనా సంరక్షకుడా! అని పిలుస్తుంటుంది. శ్రద్ధతో ఖుర్ఆన్ కరీంను చూసినచో తెలియునదేమనగా మొదటి అధ్యాయంలోనే అల్లాహ్ తాలా ఈ దుఆను నేర్పించాడు. అనగా **ఇహ్దినా స్సిరాతల్ ముస్తఖీమ సిరాతల్లజీన అన్అంత అలైహిం ఘైరుల్ మఘ్జూబి అలైహిం వలా జ్జాల్లీన్.** (ఫాతిహా: 6,7)

అన్ని లాభాలను, ప్రయోజనాలను తనలో కల్గియున్నప్పుడు మరియు అన్ని రకాల చెడులను, నష్టాలనుండి రక్షించబడినప్పుడే దుఆ సంపూర్ణ మవుతుంది. కావున ప్రయోజనాలన్నింటిలో శ్రేష్టమైన ప్రయోజనాలన్నియు ఈ దుఆలో ఉన్నాయి. యాచించబడదగినవన్నియు ఈ దుఆలో గలవు. అతిపెద్ద నష్టాల నుండి, మానవున్ని వినాశనం చేయునట్టి వాటినన్నింటినుండి కాపాడు మార్గం కూడ ఈ దుఆలో గలదు.

నేను పదే పదే తెల్పుచువస్తున్న విషయమేమనగా, అనుగ్రహించబడిన వారు 4 వర్గాలుగా విభజించబడ్డారు. ఒకరు ప్రవక్తలు. రెండవవారు సత్యవంతులు. మూడవవారు అమరులు. నాలుగవవారు సత్పుర్షులు. ఒక విధముగా చూసినచో ఈ దుఆలో ఆయా నాలుగు వర్గాల వారి విశిష్టతలను యాచించమని కూడ గలదు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 371, ప్రచురణ 2018 ఖాదియాన్)

**భూమండలంపై ఉన్నటువంటి అట్టి విభేదాలను ఖుర్ఆన్ బోధనలు గాకుండా మరే బోధనలు దూరం చేయగలవు?. ఈ గ్రంథము దైవం నుండి అవతరించబడిందని ప్రపంచ ప్రజలకు తెలిసినప్పుడే వారు తమ అభిప్రా యాలను మార్చుకుంటారు.**

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు అన్నహల్ ఆధ్యాయపు 65వ సూక్తి **వమా అన్జల్నా అలైకల్ కితాబ ఇల్లా లితుబయ్యిన లహుముల్లజిఖ్తలఫూ ఫీహి వహుదన్ వ్వ రహమతన్ ల్లి ఖౌమిన్ య్యుమినూన్**ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

పవిత్ర ఖుర్ఆన్ అవతరణ యొక్క మరొక ఆవశ్యకత ఏమిటనగా, భూమండలంపై నివసిస్తున్న ప్రజలలో సద్గుణాలు మరియు ధార్మికపరమైన అంశాలలో తీవ్రమైన విభేదాలు ఉంటాయి. ఇలాంటి పరిస్థితిలో దేవుని నుండి ఒక నమ్మశక్యమైన బోధనలు అవతరించనంత వరకు ఈ విధేదాలు ఏ విధముగాను దూరం కాలేవు. కావున అలాంటి బోధనలను బోధించడానికే ఈ గ్రంథము అవతరించినది.భూమండలంపై ఉన్నటువంటి అట్టి విభేదాలను ఖుర్ఆన్ బోధనలు గాకుండా మరే బోధనలు దూరం చేయగలవు?. ఈ గ్రంథము దైవం నుండి అవతరించబడిందని ప్రపంచ ప్రజలకు తెలిసినప్పుడే వారు తమ అభిప్రాయాలను మార్చుకుంటారు. అలా కానిచో వారు తమ అభిప్రాయాలను ఏలా మార్చుకోగలరు?. ఎందుకనగా స్వాభావిక పరంగా చూసినచో ప్రతి వ్యక్తి తమ అభిప్రాయాలను ఇతరుల అభిప్రాయాలపై ప్రాధాన్యత నిచ్చుటకు ప్రయత్నించును.

పూర్వపు ప్రవక్తల తరువాత వచ్చిన ఇతర ప్రవక్తల విషయంలో కూడ మీకు అభ్యంతరాలున్నాయి. నిజానికి మీ అపసవ్య వ్యవహారాల వలనే ఇతర ప్రవక్తలు అవతరించారు. మీరు సత్యాన్ని వీడి ఎందుకు విభేదించసాగారు?. మీరు విభేదించనిచో నిస్సందేహముగా ప్రవక్తల అవసరమే ఉండేదికాదు. కాని మీరే స్వయముగా విభేదించుజబ్బును సృష్టించుకున్నారు. ఆపై విభేదాలను దూరం చేయడానికి దైవుని వైపు నుండి ఒకరు రావలసిన అవసరం ఏమున్నదని నేడు వాధిస్తున్నారు? అనే ఆంశం వైపు కూడ ఈ సూక్తిలో సూచిక గలదు.

పైన పేర్కొనబడిన ఆంశం దృష్ట్యా హజ్రత్ మూసా అలైహిస్సలాంపై అవతరించిన ధర్మశాస్త్రాన్ని ఒకవేళ ప్రజలు అనుసరిస్తూ, ఏ విధముగాను విభేదించకుండ ఉన్నచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా (8 పేజిలో)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

**(1968)** వహబ్ బిన్ అబ్దుల్లాహ్ సవాయి ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు హజ్రత్ సల్మాన్ రజి మరియు హజ్రత్ అబూదర్దా రజిలను పరస్పరం సోదరులను చేశారు. హజ్రత్ సల్మాన్ రజి హజ్రత్ అబూదర్దా రజిను కలవడానికి వెళ్ళారు. ఆ క్రమంలో వారు రజి హజ్రత్ ఉమ్మే దర్దా మురికిపట్టిన దుస్తువులను ధరించి ఉండడాన్ని చూశారు. కావున మీరు ఇలా ఉండడానికి గల కారణమేమిటి? అని వారిని వీరు రజి అడిగారు. అందుకు వారు మీ సోదరుడైన అబూ దర్దాకు ప్రాపంచికత పట్ల ఎలాంటి ఆసక్తి లేదు అని అన్నారు. అంతలోనే హజ్రత్ అబూదర్దా రజి అక్కడి వచ్చారు. ఆపై వారు హజ్రత్ సల్మాన్ రజి కొరకు భోజన ఏర్పాట్లు చేసి, మీరు తినండి. నేను ఉపవాసం ఉన్నాను అని అన్నారు. అందుకు హజ్రత్ సల్మాన్ రజి మీరు తిననంత వరకు నేను కూడ తినను అని సమాధానం ఇచ్చారు. (వహబ్ ఇలా తెలిపారు) అప్పుడు హజ్రత్ అబూదర్దా రజి భోజనం చేశారు. రాత్రివేళ నిద్రించారు. అంతలోనే హజ్రత్ అబూ దర్దా రజి నమాజ్ చేయడం ప్రారంభించారు. అందుకు (హజ్రత్ సల్మాన్ రజి) పడుకోండి అని అన్నారు. అప్పుడు వారు పడుకున్నారు. కొంత సమయం తరువాత మళ్ళి నమాజ్ చదవడం ప్రారంభించారు. అందుకు పడుకోండి అని మళ్ళి అన్నారు. రాత్రి చివరి ఘడియలు ప్రారంభం కాగానే హజ్రత్ సల్మాన్ రజి వారితో ఇప్పుడు మేల్కొండి అని పిలువగా వారు మేల్కొన్నారు.అప్పుడు ఇరువురు నమాజ్ సల్పినారు. ఆ తరువాత హజ్రత్ సల్మాన్ రజి వారితో ఇలా అన్నారు. నీపై నీ దేవుని హాక్కు ఉన్నది. అదే విధముగా నీ శరీరానికి నీపై హాక్కు ఉన్నది. నీ భార్యపిల్లలకు నీపై హక్కు ఉన్నది. కావున ప్రతి హక్కుదారుడి హక్కును చెల్లించవలెను. హజ్రత్ అబూ దర్దారజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని జరిగినదంతయు హుజూర్ (స)కు వినిపించారు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ సల్మాన్ రజి చెప్పింది నిజమే అని అన్నారు.

**(సహీ బుఖారి, సంపుటి 3, కితాబుస్సౌమ్, ప్రచురణ 2008, ఖాదియాన్).**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

గత జుమా ప్రసంగం కంటే ముందు ప్రసంగంలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తాలా అన్హు సంఘటనలను గూర్చి నేను ప్రసంగిస్తు వచ్చాను. వాటిలో అనేక ఆధారాలను తెల్పడం జరిగింది. వాటి ద్వారా తెలియున దేమనగా హజ్రత్ అబూబకర్ రజి ధర్మభ్రష్టులకు వారి ధర్మభ్రష్టత కారణంగా వారిని శిక్షించలేదని కేవలం వారు తిరుగుబాటుకు పాల్పడినందున మరియు యుద్ధానికి ప్రేరేపించినందునే వారి చర్యకు ప్రతి చర్యగా వారిని శిక్షించడం జరిగింది.

హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు: వారు ఇలా తెల్పుచున్నారు. నా తండ్రిగారిని ఖలీఫాగా ఎన్నుకున్న తరువాత మరియు అల్లాహ్ తాలా వారికి అమీరుల్ మోమినీన్ అనే గౌరవాన్ని ప్రసాదించిన తరువాత ఖిలాఫత్ కాలపు ప్రారంభంలోనే నలువైపుల ప్రభలుతున్న విపత్కర పరిస్థితులను, అసత్య ప్రవక్తల ప్రయత్నాలను మరియు ధర్మభ్రష్టుల తిరుగుబాటును చూశారు. ఈ క్రమంలో వారిపై ఎన్ని సమస్యలు వచ్చి పడ్డాయనగా ఒకవేళ ఆ సమస్యలు పర్వతాలపై పడినచో అవి వెంటనే ఇసుక దిబ్బల వలే మారి, నేలపైపడిపోయోవి.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత సుమారుగా అరబ్ మొత్తం ధర్మభ్రష్టతను ఎంచుకోసాగింది. కొంత మంది కేవలం జకాత్‌ను చెల్లించడాన్ని నిరాకరించారు. అలాంటి వారి విషయంలో హజ్రత్ అబూబకర్ రజి ఎలాంటి చర్యలు తీసుకున్నారో వాటిని గూర్చి గతంలోనే ప్రస్తావించడం జరిగింది.

సిద్దీఖే అక్బర్ అరబ్ తెగలకు చెందిన ధర్మభ్రష్టులను ఉద్దేశించి వ్రాసిన లేఖను ఇక్కడ పొందుపర్చడం మంచిదని భావిస్తున్నాను. తద్వారా సిద్దీఖే అక్బర్‌లో ఉన్నటు వంటి పుణ్యక్షేత్రాల ప్రాధాన్యత మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అన్ని సాంప్రదాయాలను ఆచరించు పటిష్టతను చూసి విశ్వాసం, దూర దృష్టి పెరిగిపోతుంది.

ఇన్న షైతాన లకుం అదువ్వున్ ఫత్తఖిజూహు అదువ్వన్ ఇన్నమా యద్ఊహిజ్‌బహూ లియకూనూ మిన్ అస్హాబిస్సఈర్ (ఫాతిర్: 7) అనగా నిశ్చయముగా షైతాన్ మీ శత్రువు కనుక అతనిని శత్రువుగానే యుండనిమ్ము అతడు తమ వర్గమును కేవలము మండుచున్న అగ్నిలో పడువారిలోనిగా అగుటకు మాత్రము పిలుచును.

తిరుగుబాటు దారులు ముసల్మానులను కాల్చి చంపారు. వారిని అతి క్రూరముగా చంపిన నేరానికి గురైనారు. ముసల్మానులను మంటలలో పడేవేశారు. వారి ఇళ్ళకు నిప్పు అంటించారు. వారి భార్యపిల్లలను కాల్చి చంపారు. వారి శరీర అవయవాలను కోసివేశారు. కావున హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తాలా అన్హు గారు కూడ ఆయా దుష్టులను ఆ విధముగానే శిక్షించమని ఆదేశించారు. ఎవరైతే ముసల్మానుల పట్ల ఇలాంటి చర్యలకు పాల్పడ్డారో వారందరిని ఆ విధముగానే శిక్షించారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 15 ఏప్రిల్ 2022, (15 షహాదత్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

గత జుమా ప్రసంగం కంటే ముందు ప్రసంగంలో హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తాలా అన్హు సంఘటనలను గూర్చి నేను ప్రసంగిస్తు వచ్చాను. వాటిలో అనేక ఆధారాలను తెల్పడం జరిగింది. వాటి ద్వారా తెలియున దేమనగా హజ్రత్ అబూబకర్ రజి ధర్మభ్రష్టులకు వారి ధర్మభ్రష్టత కారణంగా వారిని శిక్షించలేదని కేవలం వారు తిరుగుబాటుకు పాల్పడినందున మరియు యుద్ధానికి ప్రేరేపించినందునే వారి చర్యకు ప్రతి చర్యగా వారిని శిక్షించడం జరిగింది. ఈ ఆంశంను గూర్చి నేటి కాలపు న్యాయబద్ధులు, ధర్మమూర్తులైన హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి గారి ఖిలాఫత్ కాలంలో కొనసాగిన ధర్మభ్రష్టతను తిరుగుబాటుగా, విద్రోహచర్యగా పేర్కొన్నారు.

ఈ క్రమంలోనే వారు (అ) హజ్రత్ అబూబకర్ రజి వీరత్వం, శూరత్వంను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు: " వారి ఖిలాఫత్ కాలం భయాంధోళనలతో మరియు సమస్యాత్మకమైన సమయమనే విషయం పరిశోధకులకు తెలియనిది కాదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత ఇస్లాం మరియు ముసల్మానులపై సమస్యాత్మక పరిస్థితులు ఎదురైనాయి. చాలా మంది కపట విశ్వాసులు ధర్మభ్రష్టతను అవలంభించారు. ధర్మభ్రష్టతను అవలంభించిన వారు గొంతెత్తి మాట్లాడడం ప్రారంభించారు. ఆరోపణలు చేయు వర్గీయులలో నుండి కొందరు అసత్య ప్రవక్తుత్వ ప్రకటన చేశారు. అనేక నమ్మకద్రోహులు వారి చెంతకు చేరినారు. ఈ క్రమంలోనే ముసైల్మా కజ్జాబ్ తో ఒక లక్ష మంది మూర్ఖులు, దుష్టులు ఏకమయ్యారు. ఫలితముగా అల్లరులు, అలజడులు ఎగిసిపడసాగాయి. సమస్యలు పెరిగిపోయాయి. ఈ విపత్కర పరిస్థితులు చుట్టు ప్రాంతాలన్నింటిని చుట్టు ముట్టాయి. విశ్వాసులు చాలా బలంగా కంపించారు. ఆ సమయంలో ప్రజలందరు పరీక్షించబడ్డారు. అతి భయంకరమైన మరియు స్పృహలేకుండా చేయు నట్టి పరిస్థితులు ఎదురైనాయి. విశ్వాసులు ఎంతటి నిస్సహాయ స్థితిలోకి చేరిపోయారనగా వారి మనస్సులో రగిలే అగ్ని జ్వాలలను రాజేసినట్లున్నది. లేక కత్తితో కోసినట్లుగా తలపించినది. అప్పుడప్పుడు వారు ఖైరుల్ బరియ్యా (సల్లల్లాహు అలైహి వసల్లం) గారి మృతిని తలచుకొని, అప్పుడప్పుడు మనుషులను కాల్చి బూడిద చేయునట్టి విధముగా రగులుతున్న అగ్ని జ్వాలలను చూసి ఏడుస్తూ కూర్చునేవారు. నిర్మలమైన వాతవరణమే కనబడడం లేదు. పెంటపై విస్తరించే గుమ్మడి తీగలవలే అల్లమూకలు వేగంగా విస్తరించిపోయారు. విశ్వాసుల భయాందోళనలు రెంటింపు అయ్యాయి. గుండే భయంతో, నిస్సహాయతతో కంపించ సాగింది. ఇలాంటి (క్లిష్ట) పరిస్థితులలో (హజ్రత్) అబూబకర్ రజియల్లాహు అన్హు ఆ కాలపు నాయకుడిగా, (హజ్రత్ ) ఖాతమున్నబియ్యీన్ (స) గారి ఖలీఫాగా నియమించబడ్డారు. దాంబికులు, అవిశ్వాసులు, ధర్మభ్రష్టుల విధానాలను, నడవడికలను వారు రజి క్షుణ్ణముగా పరిశీలించి వారు బాధతో తల్లడిల్లిపోయారు. శ్రావణ మాసంలో కురిసే వర్షపు జల్లుల వలే వారి రజి కన్నీటి కారసాగింది. వారు (రజియల్లాహ్ అన్హు) (తమ) అల్లాహ్ నుండి ఇస్లాం మరియు ముసల్మానుల శ్రేయస్సుకోసం దుఆల చేశారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు: వారు ఇలా తెల్పుచున్నారు.

నా తండ్రిగారిని ఖలీఫాగా ఎన్నుకున్న తరువాత మరియు అల్లాహ్ తాలా వారికి అమీరుల్ మోమినీన్ అనే గౌరవాన్ని ప్రసాదించిన తరువాత ఖిలాఫత్ కాలపు ప్రారంభంలోనే నలువైపుల ప్రభలుతున్న విపత్కర పరిస్థితులను, అసత్య ప్రవక్తల ప్రయత్నాలను మరియు ధర్మభ్రష్టుల తిరుగుబాటును చూశారు. ఈ క్రమంలో వారిపై ఎన్ని సమస్యలు వచ్చి పడ్డాయనగా ఒకవేళ ఆ సమస్యలు పర్వతాలపై పడినచో అవి వెంటనే ఇసుక దిబ్బల వలే మారి, నేలపైపడిపోయోవి. కాని

అల్లాహ్ తాలా వారికి ప్రవక్తలు, సందేశహరుల వంటి సహనాన్ని, ఓర్పును అనుగ్రహించాడు. ''

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెలిపారు: '' చివరికి వారికి అల్లాహ్ సహాయ సహకారాలు అందినాయి. అసత్య ప్రవక్తలు హత్య చేయబడ్డారు. ధర్మభ్రష్టులు నాశనం చేయబడ్డారు. విపత్తులు దూరం చేయబడ్డాయి. సమస్యలు దూరమైనాయి. అన్ని సమస్యలకు తగిన పరిష్కారం చేయబడ్డాయి. ఖిలాఫత్ పరంపర స్థిరత్వంను పట్టుకున్నది. అల్లాహ్ తాలా విశ్వాసులను కష్టాల నుండి కాపాడినాడు. వారి భయాందోళనల స్థితి శాంతియుత స్థితిలోకి మార్చబడింది. వారి కోసం వారి ధర్మాన్ని బలోపేతం చేయడమైనది. ఒక ప్రపంచాన్ని సత్యంపై స్థిరపర్చడం జరిగింది. దుష్టుల ముఖాలు నల్లబడిపోయాయి. మరియు తన వాగ్దానాలను నెరవేర్చినాడు. ఆపై తన దాసుడైన హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజికు సహాయాన్ని అందించాడు. దుష్టుల నాయకులను, విగ్రహారాధకులను వినాశనం చేశాడు. అవిశ్వాసుల గుండెలలో ఎంతటి భయాన్ని నింపాడనగా వారు నిచ్చేష్టులైపోయారు. చివరికి వారు ప్రాయశ్చిత్తం చేసుకొంటూ తిరిగి వచ్చారు. ఇదే ఉగ్రరూపుడైన అల్లాహ్ వాగ్దానం. అతడే సత్యవంతులందరి కంటే ఎక్కువ సత్యవంతుడు. కావున ఒక్కసారి ఆలోచించు చూడండి. ఖిలాపత్ వాగ్దానంను ఏ విధముగా, ఏ రకముగా, ఏ సంకేతముల ద్వారా (హజ్రత్ అబూబకర్) సిద్దీఖ్ రజి వ్యక్తిత్వంలో పూర్తిచేశాడో తెలుస్తుంది. నేను అల్లాహ్ తాలా దుఆ చేస్తాను. ఈ ఆంశంను పరిశీలించుటకు మీ మనస్సులను తెరుచుగాకా!.'' హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెలిపారు: '' మరల పరిశీలించి చూడండి! వారు ఖలీఫాగా ఎన్నుకోబడిన సమయంలో ముసల్మానుల పరిస్థితులు ఎలా ఉండేవో తెలుస్తుంది. అగ్నికి ఆహుతి అయినా వ్యక్తి వలే ఇస్లాం పరిస్థితులు ఉండేవి. ఆ తరువాత అల్లాహ్ తాలా ఇస్లాం శక్తిని తిరిగి పునరుద్దరించాడు. అఘాతం నుండి దానిని బయటికి తీసాడు. అసత్య ప్రవక్త వాగ్దాతలు భయంకరమైన శిక్షకు గురైనారు. ధర్మభ్రష్టులు జంతువుల వలే నాశనం చేయబడ్డారు. అల్లాహ్ తాలా విశ్వాసులను శవాల వలే ఉన్నటు వంటి భయానక స్థితి నుండి ప్రశాంతమైన స్థితికి తీసుకవచ్చాడు. ఆ బాధలు దూరం చేయబడిన తరువాత ముసల్మానులు సంతోషించ సాగారు. (హజ్రత్ అబూబకర్ ) సిద్దీఖ్ రజికు అభినందనలు తెలుపసాగారు. స్వాగతం పలికారు. వారిని కలిసారు. వారిని గౌరవించారు, ప్రశంసించారు. మర్యాదతో వ్యవహరించసాగారు. వారు కూడ వారి అభిమానాన్ని మనస్సులో నింపుకున్నారు. ముసల్మానులు వారి ప్రతి ఆదేశాన్ని తూచ తప్పకుండా ఆచరించసాగారు. అందుకు ముసల్మానులు వారికి కృతజ్ఞతలు తెలుపసాగారు. ఆపై వారు తమ మనస్సులో తేజస్సును నింపుకున్నారు, ముఖాన్ని ఆకర్షనీయంగా మార్చుకున్నారు. ప్రేమాభిమానాలలో ఒకరి కంటే మరొకరు పెరిగిపోయారు. పూర్తి అభిష్టంతో వారిని అనుసరించసాగారు. ముసల్మానులు వారిని ఒక శుభప్రదమైన వ్యక్తిగా, ప్రవక్తల వలే సహాయ సహకారాలను పొందువారిగా భావించేవారు. ఇవన్నియు (హజ్రత్ అబూబకర్ ) సిద్దీఖ్ రజి గారి సత్యత మరియు పూర్తి నమ్మకం వలనే సాధ్యమైయ్యాయి. ''

(సిర్రుల్ ఖిలాఫా, ఉర్దూ అనువాదం. అరబి రచన, ప్రచురణ నజారత్ ఇషాఅత్ పుట 47-51)

ఈ సిర్రుల్ ఖిలాఫా అనునది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అరబిరచన. దాని ఉర్దూ అనువాదం ఇది.

ధర్మభ్రష్టతతో కూడిన ఉపద్రవం మరియు తిరుగుబాటు ఉనికిలోకి రావడం తోనే వారు రజి కొంత సైన్యాన్ని ఆయా ఉపద్రవాలను ఎదుర్కొవడానికి పంపించారు. ఇంతకు ముందు కూడ ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత సుమారుగా అరబ్ మొత్తం ధర్మభ్రష్టతను ఎంచుకోసాగింది. కొంత మంది కేవలం జకాత్‌ను చెల్లించడాన్ని నిరాకరించారు. అలాంటి వారి విషయంలో హజ్రత్ అబూబకర్ రజి ఎలాంటి చర్యలు తీసుకున్నారో వాటిని గూర్చి గతంలోనే ప్రస్తావించడం జరిగింది.

ఇప్పుడు రెండవ తెగకు చెందిన వారిని గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది. వారు కేవలం ఇస్లాంను వీడడమే గాకుండా తిరుగుబాటు కూడ చేశారు. ఆపై వారి ప్రాంతంలో ఉన్నటు వంటి ముసల్మానులను పగతో చంపివేశారు. హజ్రత్ అబూబకర్ రజి కూడ అలాంటి వారికి తగిన బుద్ది చెప్పాలని నిశ్చయించుకున్నారు. ఈ విషయాన్నే బిదాయతు వన్నిహాయతులో ఈ విధముగా పేర్కొనబడింది. హజ్రత్ ఉసామా రజి సైన్యం విశ్రాంతి తీసుకున్న తరువాత హజ్రత్ అబూబకర్ రజి స్వయముగా ఇస్లామీయ సైన్యాన్ని తమ వెంట తీసుకోని మదీనా నుండి జుల్ ఖస్స వైపు బయలుదేరినారు. నాటి ప్రయాణంను అనుసరించి ఈ ప్రాంతం మదీనా నుండి ఒక పగలు మరియు ఒక రాత్రికి సరిపడ దూరంలో గలదు. అనుచరులలో హజ్రత్ అలీ రజికూడ ఉన్నారు. వారు హజ్రత్ అబూబకర్ రజితో మీరు మదీనాకు తిరిగి వెళ్ళిపోండి. ఆ ఆటవిక ప్రజలతో యుద్ధం చేయుటకు మీ స్థానంలో మరొక వీరుడిని సేనాధిపతిగా నియమించండి అని పదే పదే వేడుకున్నారు. ఈ విషయంను గూర్చి హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. నా తండ్రి గారు ఖడ్గమును చేత పట్టుకొని ఒక ఒంటెపై కూర్చొని ప్రయాణించసాగారు. ఆ సమయంలో హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి ముందుకు వచ్చి వారి ఒంటె ముక్కుత్రాడును పట్టుకొని ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధం రోజున తెల్పినట్టి ఒక విషయాన్ని నేను మీకు తెలుపాలి అని అనుకుంటున్నాను. మీరు ఖడ్గాన్ని ఎందుకు పట్టుకున్నారు?. మీ ప్రాణాలను అడ్డువేస్తూ మమ్ములను కష్టాలలో పడవేయకండి. హజ్రత్ అలీ రజి హజ్రత్ అబూబకర్ రజితో ఇలా అన్నారు. మీ ప్రాణాలను అడ్డువేస్తూ మమ్ములను కష్టాలలో పడవేయకండి. దేవుని ప్రమాణం! మీ ప్రాణాలకు ఏదైన నష్టం జరిగినచో మీ తరువాత మాకు ఎన్నడు కూడ ఇస్లాంను చూడు భాగ్యము లభించదు. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి తిరిగి వచ్చారు. కాని సైన్యాన్ని పంపించారు.

(అల్ బిదాయతు వన్నిహాయతు సంపుటి 3, భాగం6, పుట 311-312, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ )

హజ్రత్ ఉసామా రజి మరియు వారి సైన్యం విశ్రాంతి తీసుకున్న తరువాత వారి ఒంటెలు, గుర్రాలు కూడ అలసటను తీర్చుకున్న తరువాత ముసల్మానుల అవసరాలకు మించి జకాత్‌కు చెందిన ధనం అధికముగా ప్రోగుకాసాగింది. అప్పుడు హజ్రత్ అబూబకర్ రజి ఆ ధనాన్ని సైన్యంలో పంచిపెట్టారు. అలా వారు రజి 11 జెండాలను సిద్ధం చేశారు.

ఒక జెండాను హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి కొరకు సిద్ధం చేయించి వారిని తులైహా బిన్ ఖువైలిద్‌తో యుద్ధం చేయుటకు పంపించారు. అక్కడ యుద్ధం ముగియగానే బుతాఅ లో ఉన్నటు వంటి మాలిక్ బిన్ నువైరహ్ ఒకవేళ ఇంకా యుద్దానికి కాలుదువ్వుచున్నచో అతనితో యుద్ధం చేయమని ఆదేశించారు. వీరందరు ధర్మభ్రష్టులు. పైగా యుద్ధానికి కాలు దువ్వసాగారు. బుతాఅ బనూ అసద్ ప్రాంతానికి చెందిన ఒక చెలిమ పేరు. అటువైపు వారిని పంపించారు. హజ్రత్ ఇక్రమా బిన్ అబూజహల్ రజి కొరకు మరొక జెండాను సిద్ధం చేయించి వారిని ముసైల్మాతో యుద్ధం చేయడానికి పంపించారు. మూడవ జెండా హజ్రత్ ముహాజిర్ బిన్ అబూ ఉమయ్య కొరకు రజి కొరకు సిద్ధం చేయించి వారిని అన్సి సైన్యంతో యుద్ధం చేయమని సాగనంపారు. ఆ తరువాత వారిని ఖైస్ బిన్ మక్షూహ్ మరియు అబ్‌నాఅ కు చెందిన తిరుగుబాటు యమన్ ప్రజలతో యుద్ధం చేస్తున్న ముస్లింలకు సహాయంను అందించమని ఆదేశించారు. అబ్‌నాఅ కూడ ఫారిస్ తేగలకు చెందిన ఒక తెగవారి వారసులు. వారు యమన్‌లో నివాసం ఉండేవారు. కాని అరబ్‌లను వివాహం చేసుకున్నారు. మరల ఇలా తెలిపారు. అక్కడి నుండి బయలుదేరి కిందా వారితో యుద్ధం చేయుటకు హజర్ మౌత్‌కు చేరుకొమ్మని కూడ ఆదేశించారు. ఈ హజర్ మౌత్‌కూడ యమన్ ప్రాంతానికి చెందినదే. నాలుగవ జెండాను హజ్రత్ ఖాలిద్ బిన్ సయీద్ బిన్ ఆస్ రజి కొరకు సిద్ధం చేసి వారిని హంఖతైన్ వైపు పంపించారు. ఇది సిరియా సరిహద్దు ప్రాంతం. ఐదవ జెండాను హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి కొరకు సిద్ధం చేయించి వారిని ఖుజాఅ మరియు వదీఆ మరియు హారిస్ ప్రాంతాల ప్రజలతో యుద్ధం చేయడానికి సాగనంపారు. ఆరవ జెండాను హజ్రత్ హుజైఫా బిన్ మిహ్‌సన్ ఘల్‌ఫామి రజి కొరకు సిద్ధం చేయించి వారిని దబా ప్రజల వైపు సాగనంపారు. దబా కూడఅరబ్‌ల వ్యాపార ప్రాంతమైన అమ్మాన్ లోని భాగం. ఈ అమ్మాన్ కూడ చాలా పురాతనమైన నగరం. ఇక్కడ మార్కెట్ నిర్వహించబడేది. ఏడవ జెండాను హజ్రత్ అర్‌ఫజా బిన్ హర్‌సమా రజి కొరకు సిద్ధం చేశారు. ఆపై వారిని మహరా ప్రాంతానికి పంపించారు. ఈ మహర ప్రాంతం కూడ యమన్‌కు చెందిన ప్రాంతంలోని ఒక భాగమే. హజ్రత్ అబూబకర్ రజి ఈ ఇరువురుని ఈ ప్రాంతంలో ఏకం కమ్మని అదేశించారు. కాని వారికి కేటాయించిన ప్రాంతంలో మాత్రం వారే ఇతరులపై అమీర్‌లుగా కొనసాగుతారని కూడ స్పష్టం చేశారు. అనగా ముందుగా యమన్ వారు ఆ తరువాత ఇతరులు. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి షురాఅబీల్ బిన్ హసనను హజ్రత్ అక్రమ బిన్ అబూజహల్ వెనుక పంపించారు. ఆ క్రమంలో వారికి ముందుగా యమన్‌ను జయించి ఆ తరువాత ఖుజా వైపు బయలుదేరమని ఆదేశించారు. అదే విధముగా ధర్మభ్రష్టులతో

యుద్ధం చేయుచున్నప్పుడు మాత్రం నీ సైన్యానికి నీవే అమీర్‌వు అని తెలిపారు. తొమ్మిదవ జెండాను హజ్రత్ తురైఫా బిన్ హాజిజ్ రజి కొరకు సిద్ధం చేశారు. ఆపై వారిని బనూ సులైమ్ మరియు బనూ హవాజిన్ తెగలతో యుద్ధం చేయమని ఆదేశించారు. పదవ జెండాను హజ్రత్ సువైద్ బిన్ ముఖ్రిన్ రజి కొరకు సిద్ధం చేయించివారిని యమన్‌కు చెందిన తిహామా ప్రాంతం వైపు పంపించారు. పదకొండవ జెండాను హజ్రత్ అలాఇ రజియల్లాహ్ అన్‌హు బిన్ హజ్రమీ కోసం సిద్ధం చేయించి వారిని బెహ్రైన్ వైపు వెళ్ళమని ఆదేశించారు. ఫలితముగా ఈ సేనాధిపతులందరు జుల్ ఖస్స ప్రాంతం నుండి తమ తమ నిర్దేశిత ప్రాంతాల వైపు బయలుదేరినారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 257, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)(సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి షఖ్సియత్ వ కార్‌నామే పుట 288, మక్తబల్ ఫుర్ఖాన్, ముజఫర్ ఘడ్, పాకిస్తాన్) ( ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 527, సంపుటి 2, పుట 270, 311, 496) (ముఅజముల్ వసీత్ బనీ అనే పద నిర్వచనం)

హజ్రత్ అబూబకర్ రజి ప్రతి సైన్యానికి చెందిన సేనాధిపతులకు మీరు వెళ్ళుచున్న ప్రాంతంలో ఉన్నటు వంటి వీరులైన ముసల్మానులను కూడ తమ వెంట తీసుకొని వెళ్ళమని, మరి కొంత మంది వీరులను ఆయా ప్రాంత పర్యవేక్షణ కోసం అక్కడే కాపాలగా ఉంచమని ఆదేశించారు.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 257, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

హజ్రత్ అబూబకర్ రజి చేసిన ఈ పంపకాలను గూర్చి ఒక రచయిత ఈ విధముగా వ్రాసాడు. జుల్ ఖుస్సా సైన్యానికి కేంద్ర బింధువు అయినది. ఇక్కడి నుండే ఇస్లామీయ సైన్యం ధర్మభ్రష్టతను అవలంభించి వికృత చేష్టలకు పాల్పడుచున్న వారిని అణగత్రొక్కడం కోసం బయలు దేరింది. హజ్రత్ అబూబకర్ రజి ప్రణాళిక ద్వారా వారికి ఉన్నటు వంటి భౌగోళిక శాస్త్రపు సూక్ష్మ పరిజ్ఞానం మరియు యుద్ధ ప్రావీణ్యతలను గూర్చి తెలుస్తుంది. సైన్యాన్ని పంపకాలు చేసి వాటికి ప్రాంతాలను కేటాయించు అంశను చూసినచో హజ్రత్ అబూబకర్ రజికు ఆయా ప్రాంతాలకు చెందిన అన్ని రకాల మౌలిక, భౌగోళిక అంశాల పట్ల పూర్తి అవగాహన ఉన్నట్లుగా తెలుస్తుంది. పైగా ఎక్కడ పంటభూములున్నాయి, ఎక్కడ ప్రజలు నివసిస్తున్నారు అనే విషయాలతో పాటు అరబ్ ద్వీపంలోని అన్ని మార్గల అవగాహన కూడ ఉన్నట్లుగానే తెలుస్తుంది.

ఒక విధముగా చెప్పదలచినచో అరబ్ ద్వీపము మొత్తం వారి కన్నుల ముందు కదలాడుచున్నట్లుగా ఉన్నది. నేటి కాలంలో నూతన టెక్నాలజీ వలన కేంద్రములో అన్ని రకాల రూటు మ్యాప్‌లను ఏర్పాటు చేసుకున్నట్లుగా తలపించేది. ఏ వ్యక్తి అయినా కూడ సైన్యాన్ని పంపే విధానాన్ని, దిశలను, విడివిడిగా పోరాడిన తరువాత మరల కలసి పోరాడుటకు ఏకం కావడం, కలసి పోరాడిన తరువాత మరల విడివిడిగా పోరాడుటకు ఇతర ప్రాంతాలకు వెళ్ళడం వంటి వాటిని చూసినట్లైతే ఈ ప్రణాళిక మొత్తం అరబ్‌లోనే అసాధరణమైన ఉదాహరణ మరియు ఖచ్చితమైన అంచనాతో ముడిపడి యున్నదని చెప్పుకోవచ్చును. అదే విధముగా ఆ సైన్యాలతో సంప్రదింపులు జరుపు విధానం కూడ చాలా వింతైనదని చెప్పవచ్చును. అబూబకర్ రజి కు సైన్యం ఎప్పుడు ఎక్కడ ఉన్నది అనే విషయం తెలుస్తు ఉండేది. అంతేగాకా దాని కదలికలు, ఇతర విషయాలు కూడ చాలా బాగుగా తెలిసేవి. ఇవియేగాకా వారికి ఎలాంటి విజయం చేకూరింది, తదుపరి రోజున వారు ఏమి చేయబోతున్నారు అనే విషయం కూడ వారికి తెలుసు. సమాచార వ్యవస్థలు చాలా వేగవంతముగా మరియు చాలా గోప్యముగా కొనసాగేవి. యుద్ధ మైదానంలో జరుగుతున్న యుద్ధంను గూర్చిన సమాచారం కూడ మదీనా కేంద్రములో ఉన్నటు వంటి హజ్రత్ అబూబకర్ రజికు తెలిసేది. సైన్యం మొత్తంతో సంప్రదింపులు ఉండేవి. కేంద్రీయ మరియు యుద్ధ మైదానలలో సైనిక సమాచారంలను చేరవేయు బాధ్యతలను అబూ ఖైసమా అన్సారి , సలమ బిన్ సలమా, అబూ బర్జా అస్లమీ మరియు సలమ బిన్ వఖష్‌లు కీలక పాత్రను పోషించేవారు.

ఏ సైన్యాన్ని అయితే అబూబకర్ రజి సాగనంపారో అవి పరస్పరం అన్యోన్యతను కల్గియుండేవి. ఖిలాఫత్ విజయాలలో ఇది కూడ ఒక ప్రాధాన్యమైన విజయంగా భావించబడేది. ఎందుకనగా ఆ సైన్యంలో నాయకత్వ పటిష్టతతో పాటు ఒక గొప్ప విధానం కూడ ఉన్నది.

ఇవియేగాకుండా వారికి యుద్ధ ప్రావీణ్యత గతంలో నుండే ఉండేది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలోనే యుద్ధాలలో , దాడులలో వారికి చాలా గొప్ప అనుభం ఉండేది. అబూబకర్ రజి కాలంలో కూడ సైనిక వ్యవస్థ మొత్తం అరబ్ లోని సైనిక వ్యవస్థల కంటే చాలా శక్తివంతముగా ఉండేది. ఆయా సైన్యానికి ప్రధాన సేనాధిపతిగా సైఫుల్లాహ్ అల్ మస్‌లూల్ ఖాలిద్ బిన్ వలీద్ ఉండేవారు. వారు ఇస్లామీయ విజయాలలో మరియు ధర్మభ్రష్టతను అవలంభించు వారిని అణిచివేయుటలో వారు ఒక ప్రత్యేకతను కల్గియున్నారు. ఇస్లామీయ సైన్యంను విభజించడం వంటివి సైనిక ప్రణాళికలో చాలా చాలా ప్రాధాన్యతను కల్గియుండేవి. ఎందుకనగా ధర్మభ్రష్టులందరు అప్పటి వరకు వారి వారి ప్రాంతాలలో విడివిడిగానే ఉన్నారు. అనగా వేరు వేరుగానే ఉన్నారు. ఐక్యమత్యంగా లేకుండిరి. ముసల్మానులకు వ్యతిరేకముగా వారు ఒక సమూహంగా ఏకం కాలేక పోయారు. పెద్ద పెద్ద తెగలవారు సుదూర ప్రాంతాల వరకు విస్తరించి ఉండిపోయారు. వారు పరస్పరం ఏకమయ్యేంత సమయం వారివద్ద లేకుండెను. ఎందుకనగా ధర్మభ్రష్టత ప్రారంభమై అప్పటికి ఇంకా మూడు నెలలు కూడ పూర్తి కాలేదు. రెండవది వారు ముసల్మానుల ద్వారా తమకు పొంచి ఉన్నటు వంటి ఆపదను గూర్చి అంచనా వేయలేక పోయారు. కొన్ని నెలలోనే ముసల్మానులను పూర్తిగా నామరూపాలు చేస్తామనే ఆలోచనలలో మునిగిపోయారు. అందుకే అబూబకర్ రజి ఆ అసత్యవంతులు పరస్పరం ఏకం కాకముందే అకస్మత్తుగా వారిపై దాడి చేసి వారి ప్రతిష్టను , వారి రాజ్యాలను కూల్చివేయాలని చూశారు. అందుకే హజ్రత్ అబూబకర్ రజి వారి ఉపద్రవం పెరుగక ముందే వారిని పూర్తిగా అంతమొందించాలని చూశారు. వారు తమను తాము నిలదొక్కుకునెందుకు ఎలాంటి అవకాశంను గాని, తమ తిరుగుబాటుకు ఊతం గాని ఇవ్వలేదు. ముసల్మానులకు బాధను చేకూరనివ్వలేదు.

(సయ్యదినా అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం, మరియు వ్యవహార శైలి. డాక్టర్ అలీ ముహమ్మద్ సెలాబి అనువాదం పుట 288-290, మక్తబా అల్ ఫుర్ఖాన్, ముజఫర్ ఘడ్ పాకిస్తాన్)

ఆ సమయంలో హజ్రత్ అబూబకర్ రజి రెండు ఆదేశాలను జారి చేశారు. ఒకటి: అరబ్ తెగల వారి పేరుతో కూడుకున్నది. రెండవది: సేనాధిపతులకు మార్గదర్శకాలతో కూడినది.

(హజ్రత్ అబూబకర్ రజి కే సర్కారి ఖుతూత్ కూర్పు ఖుర్షీద్ అహ్మద్ ఫారూఖ్ పుట 22)

మొదటి రచయిత డాక్టర్ అలీ ముహమ్మద్ సెలాబీ గారు ఒక లేఖను గూర్చి ఈ విధముగా వ్రాసారు. ఇస్లామీయ సైన్యంను సిద్ధం చేయడం మరియు పటిష్టమైన వ్యవస్థను రూపొందించిన తరువాత లిఖితపూర్వకమైన ఆహ్వాన పత్రికల పరంపర కూడ కొనసాగింది. ఈ పరంపర చాలా ప్రాధాన్యతను సంతరించుకున్నది.

హజ్రత్ అబూబకర్ రజి ఒక సంక్షిప్త సాధారణ లేఖను వ్రాసి పంపారు. అదేమనగా ధర్మభ్రష్టులతో యుద్ధం చేయడానికి ముందు వారు ఆలేఖను ధర్మభ్రష్టతను అవలంభించువారి మరియు నిలకడగా ఉన్నవారి మధ్యలో ఉన్నత ప్రామాణికాల మేరకు ఆ సందేశాన్ని వ్యాపింపజేయుటకు ప్రయత్నించారు. తెగల వద్దకు ప్రజలను సాగనంపారు. వారి వద్దకు చేరుకొని ప్రతి సమూహంలో ఈ లేఖను చదివి వినిపించమని ఆదేశించారు. ఈ లేఖ సందేశం అందిన ప్రతి ఒక్కరిని ఈ సందేశాన్ని ఇతరుల వరకు చేరవేయమని ఆదేశించారు. హజ్రత్ అబూబకర్ రజిను ఆ లేఖలో సామాన్యులను మరియు ఉన్నత వర్గీయులను దృష్టిలో పెట్టుకొని సందేశాన్ని ఇచ్చారు. అది వారు ఇస్లాంలో నిలకడగానే ఉన్నా లేదా ధర్మభ్రష్టతను అవలంభించినా కూడ.

(సయ్యదినా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారి శైలి. డాక్టర్ అలీ ముహమ్మద్ సెలాబి అనువాదం పుట 290-291, మక్తబల్ ఫుర్ఖాన్ ముజఫర్ ఘడ్ పాకిస్తాన్)

హజ్రత్ అబూబకర్ రజి అరబ్ తెగలను ఉద్దేశించి వ్రాసిన లేఖను తిబ్రి చాలా వివరణముగా పేర్కొన్నారు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ సిర్రుల్ ఖిలాఫాలో ఆ లేఖను గూర్చి ప్రస్తావించారు. వారు (అ) ఇలా తెలిపారు. సిద్దీఖే అక్బర్ అరబ్ తెగలకు చెందిన ధర్మభ్రష్టులను ఉద్దేశించి వ్రాసిన లేఖను ఇక్కడ పొందుపర్చడం మంచిదని భావిస్తున్నాను. తద్వారా సిద్దీఖే అక్బర్‌లో ఉన్నటు వంటి పుణ్యక్షేత్రాల ప్రాధాన్యత మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అన్ని సాంప్రదాయాలను ఆచరించు పటిష్టతను చూసి విశ్వాసం, దూర దృష్టి పెరిగిపోతుంది. ఆ తరువాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆ లేఖను ఈ విధముగా పొందుపర్చారు.

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం. ఈ లేఖ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖలీఫా అయినా అబూబకర్ నుండి అన్ని చిన్న మరియు పెద్ద తెగల వారికి వ్రాయునదేమనగా, ఇది ఎవరి వరకు చేరుకున్నా కూడ ఒకవేళ వారు

ఇస్లాంపై పటిష్టంగా ఉన్నా లేదా ధర్మభ్రష్టతను అవలంభించిన ఈ మార్గదర్శకాలను అనుసరించు ప్రతి ఒక్కరికి, మార్గదర్శకం పొందిన తరువాత మరల అంధాకారం మరియు అజ్ఞానంలోకి మరలని వారందరికి శాంతి చేకూరును గాకా!. నేను మీ ముందు అల్లాహ్ తాలా స్తోత్రములను చదివి వినిపిస్తున్నాను. అతడు తప్ప మరో ఆరాధ్యదైవం లేదు. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేడని, అతడు ఒక్కడే, అతనికి సాటి మరొకరు లేరని. అదే విధముగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి దాసుడు మరియు ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను. ఏ బోధనలను వారు సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చారో వాటిని మేము స్వీకరిస్తున్నాము. ఎవరైతే ఆ బోధనలను తిరస్కరించారో వారినే మేము అవిశ్వాసులుగా ప్రకటిస్తున్నాము. ఆపై వారితో మేము జిహాద్ చేస్తాము. తరువాత తెలియజేయునదేమనగా, అల్లాహ్ తాలా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తమ వైపు నుండి సత్యవంతుడిగా, తమ ప్రాణకోటికి శుభవార్తను అందించు మరియు హెచ్చరించు వారిగా, అల్లాహ్ తాలా ఆదేశాలవైపు ప్రజలను ఆహ్వానించువారిగా, ప్రకాశించునట్టి సూర్యునిగా అవతరింపజేశాడు. తద్వారా సజీవంగా ఉన్నవారిని వారు సల్లల్లాహు అలైహి వసల్లం భయపెట్టుదురు. అవిశ్వాసులపై తీర్మాణం చేయుదురు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను సత్యతతో స్వీకరించు వ్యక్తికి అల్లాహ్ తాలా మార్గదర్శకం చేయును. ఎవరైతే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను వ్యతిరేకించారో వారితో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధం చేశారు. చివరికి వారు ఇతరులను చూసి ఇస్లాంను స్వీకరించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలా ఆదేశాలను ఆచరింపజేశారు. సమాజ శ్రేయస్సును ఆశించారు. తమపై ఉన్నటు వంటి బాధ్యతలన్నింటిని వారు నెరవేర్చినారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. అలా అల్లాహ్ తాలా హుజూర్ (స)పై మరియు ముసల్మానులపై తన గ్రంథములో అవతరింపజేసిన సూక్తులను ఎంతో స్పష్టముగా విడమర్చి చెప్పారు. ఈ క్రమంలోనే వారు ఇలా తెలిపారు. ఇన్నక మయ్యితున్ వ ఇన్నహుం మయ్యితూన్ (అజ్జుమర్: 31) అనగా నిశ్చయముగా నీవు కూడ మరణించెవు. మరియు నిశ్చయముగా వారు కూడ మరణించెదరు. మరల ఇలా తెలిపారు. వమా జఅల్నా లి బషరిన్ మిన్ ఖబ్లికల్ ఖుల్ద (అన్బియా: 35) నీ కంటే పూర్వం ఎవరికి కూడ శాశ్వతమైన జీవితాన్ని ప్రసాదించలేదు. అఫిన్ మ్మిత్త ఫహుంల్ ఖాలిదూన్ (అన్బియా:35) ఒకవేళ నీవు మృతి చెందినచో వారు శాశ్వతముగా జీవించుదురా?. ఆ తరువాత విశ్వాసులను ఉద్దేశించి ఇలా అన్నాడు. వమా ముహమ్మదున్ ఇల్లా రసూలున్, ఖద్ ఖలత్ మిన్ ఖబ్లిహిర్రుసులు. అఫిన్మ్మాత అవ్ ఖుతిలన్ఖలబ్తుం అలా అఅఖాబికుం వమన్ యన్ఖలిబ్ అలా అఖిబైహి ఫలన్ యజుర్రల్లాహ్ షైయిఅన్. వసయజ్జిల్లాహు ష్షాకిరీన్. (ఆలే ఇమ్రాన్: 145) ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్త. నిశ్చయముగా వారి కంటే ముందు ప్రవక్తలందరు గతించి పోయారు. ఒకవేళ ఈ ప్రవక్త కూడ మృతి చెందినచో లేదా హత్యచేయబడినచో మీరు మీ మడిమలను వెనుకకు త్రిప్పుదురా?. ఎవరైతే తమ మడిమలను వెనుకకు త్రిప్పుదురో వారు అల్లాహ్‌కు ఎలాంటి నష్టాన్ని చేకూర్చలేరు. అల్లాహ్ నిశ్చయముగా కృతజ్ఞలకు ఉత్తమ ప్రతిఫలమును అందిస్తాడు. మరల వారు ఇలా వ్రాసారు: ఎవరైతే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆరాదించేవారో వారు తెలుసుకోవలసిన దేమనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందారు. ఎవరైతే ఏకేశ్వరుడు, మరెవరు సాటిలేని వాడైన అల్లాహ్‌ను ఆరాదించెదరో వారు వారు తెలుసుకోవలసినదేమనగా, అల్లాహ్ వారిని అంటిపెట్టుకొని యున్నాడు. అతడు సజీవుడు. శాశ్వతముగా ఉండువాడు. అతనికి మరణం లేదు. అతనికి కునుకు గాని, ఆవలింతలు గాని రావు. అతడు తన పనులను తాను రక్షించుకోగలడు. తన శత్రువులతో తానే ప్రతీకారం తీర్చుకొనును. వారిని శిక్షించగలడు. నేను మీతో అల్లాహ్ యొక్క నిష్టాపరతను అనుసరించుటకు, అల్లాహ్ తాలా వద్ద మీ కోసం నిర్ధేషించిన అదృష్టాన్ని, బాగ్యాన్ని పొందేటట్లు చేయడం కోసం మరియు మీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీ కోసం తీసుకవచ్చిన బోధనలను మీ వద్దకు చేర్చి అందుకు అనుగుణముగా ఆచరింపజేయడం కోసం నేను మిమ్ములను ప్రోత్సహిస్తున్నాను. మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మార్గదర్శకం ద్వారా మార్గదర్శకాన్ని పొందండి. అల్లాహ్ ధర్మాన్ని పటిష్టముగా పట్టుకొనుము. అల్లాహ్ తాలా నుండి మార్గదర్శకం పొందని వ్యకి దురదృష్టవంతుడు. అల్లాహ్ కాపాడని ప్రతి వ్యక్తి సమస్యలలో చిక్కుకొనును. అల్లాహ్‌యే సహాయం అందించని ప్రతి వ్యక్తి నిస్సహాయుడే. కావున ఎవరికైతే అల్లాహ్ మార్గదర్శకం చేయునో అతడే మార్గదర్శకం పొందినవాడగును. ఎవరైనితే అతడు తిరస్కరించునో అతడు మార్గభ్రష్టుడగును. అల్లాహ్ తాలా మరల ఇలా తెల్పుచున్నాడు. మన్ యహ్‌దిల్లాహు ఫహువల్ ముహ్‌తది వమన్ య్యుజ్‌లిల్ ఫలన్ తజిద లహు వలియ్యన్ మ్ముర్‌షిదన్ (కఅఫ్: 18) ఎవరికైతే అల్లాహ్ మార్గదర్శకం చేయునో అతడు మార్గదర్శకం పొందును. ఎవరినైతే తిరస్కరించునో అతనికి మార్గదర్శకం చేయుటకు ఏ మిత్రుడు ఉండడు. మరల వారు ఇలా వ్రాసారు: ఈ ప్రపంచంలో ఏమి జరుగుతుంది. ఇస్లాం ధర్మమును స్వీకరించనంత వరకు అతని ఏ సత్కార్యము స్వీకరించబడదు. అదే విధముగా పరలోకంలో అతని వైపు నుండి ఎలాంటి పరిహారంను, బదులును స్వీకరించబడదు. నాకు అందిన విషయమేమనగా మీలో కొందరు ఇస్లాంను స్వీకరించి, అందుకు అనుగుణముగా నడుచుకుంటూ, ఆ తరువాత అల్లాహ్ తాలాను మోసం చేస్తూ, అతని వ్యవహారంలో మూర్ఖత్వాన్ని ప్రదర్శిస్తూ మరియు షైతాన్ మాటలలో పడిపోయి మీ ధర్మాన్ని వీడినారని తెలిసింది. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. వ ఇజ్ ఖుల్నా లిల్ మలాఇకతిస్ జుదూ లి ఆదమ ఫసజదూ ఇల్లా ఇబ్‌లీస కాన మినల్ జిన్ని ఫఫసఖ అన్ అమ్‌రి రబ్బిహీ అఫతత్తఖిజూనహు వ జుర్రియ్యతహూ అవ్‌లియాఅ మిన్ దూని వహుం లకుం అదువ్వున్ బిఇస లిజ్జాలిమీన బదలా (కహఫ్:51) మేము దేవదూతలతో " ఆదమ్ కొరకు సాష్టాంగము చేయుడు" అని అనినప్పుడు ఇబ్లీస్ తప్ప అందరు సాష్టాంగము చేసిరి. అతడు జిన్నాతులలోని వాడు. కనుక అతడు తమ ప్రభువు ఆదేశమును త్రోసిపుచ్చెను. అయినను మీరు, అతడు, అతని శిష్యులు మీకు శత్రువులైనను నాకు తప్ప వారిని మిత్రులుగా చేసుకొందురా? అన్యాయుల కొరకు చాలా దుష్టమైన ఫలమిది.

మరల ఇలా తెలిపాడు. ఇన్న ష్షైతాన లకుం అదువ్వున్ ఫత్తఖిజూహు అదువ్వన్ ఇన్నమా యద్ఊహిజ్‌బహూ లియకూనూ మిన్ అస్‌హాబిస్సఈర్ (ఫాతిర్: 7) అనగా నిశ్చయముగా షైతాన్ మీ శత్రువు కనుక అతనిని శత్రువుగానే యుండనిమ్ము అతడు తమ వర్గమును కేవలము మండుచున్న అగ్నిలో పడువారిలోనిగా అగుటకు మాత్రము పిలుచును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ లేఖను ప్రస్తావించుతూ మరల ఇలా తెలిపారు: మరల నేను (హజ్రత్ అబూబకర్ రజి) ముహాజిర్లు మరియు అన్సార్‌లు మరియు ఉత్తమమైన నడవడికతో అనుసరించు వారు మరియు వారిని అనుసరించు వారిపై ఫలాన వ్యక్తిని అధికారిగా నియమించి, మీ వైపు పంపుచున్నాను. అదే విధముగా అతడు అల్లాహ్ సందేశము వైపు ప్రజలను పిలువనంత వరకు అతడు మీతో యుద్ధం చేయకూడదని, మిమ్ములను హతమార్చకూడదని అతనికి అదేశించాను.

మరల ఈ సందేశాన్ని స్వీకరించి, అంగీకరించి, గత చర్యల నుండి తప్పుకొని, సత్కార్యములు ఆచరించిన వారిని స్వీకరించుము, వారికి సహాయమును అందించుమని, ఎవరైతే తిరస్కరిస్తారో వారితో యుద్ధం చేయమని, ఎవరైతే పట్టుబడుతారో వారిలో ఏ ఒక్కరిని వదలకుండా హతమార్చమని లేదా వారిని మంటలో వేసి కాల్చమని, అన్ని రకాలుగా వారిని శిక్షించాలని, వారి మహిళలను, పిల్లలను ఖైదీలుగా బంధించాలని, ఇస్లాంను స్వీకరించడం కంటే మరే విషయంలో వారితో రాజి పడకూడదని అదేశించాను. ఆ తరువాత ఎవరైతే ఆయా నిబంధనలను అనుసరిస్తారో వారి కోరకు అది ఉత్తమమని, ఎవరైతే తిరస్కరిస్తారో వారు అల్లాహ్‌ను ఓడించలేరని తెలుసుకోవాలి. అంతేగాకా నేను నా రాయబారితో ఈ లేఖను అన్ని సమూహాల ముందు చదివి వినిపించాలని అదేశించాను.అజాన్‌యే ఇస్లాంను స్వీకరించిన సంకేతం. కావున ముసల్మానులు అజాన్ ఇచ్చినప్పుడు వారు కూడ అజాన్ ఇచ్చినచో వారితో యుద్దం నిషేదించబడును. ఒకవేళ వారు అజాన్‌ను ఇవ్వనిచో వీరు త్వరలోరనే వారిపై యుద్ధం చేయమని, ఒకవేళ వారు అజాన్ ఇచ్చినచో వారిపై ఉన్నటు వంటి హక్కులను వారి నుండి సేకరించండి. ఒకవేళ వారు తిరస్కరించినచో వారిపై వేగంగా యుద్ధాన్ని ప్రకటించుము. ఒకవేళ వారు అంగీకరించినచో వారిని స్వీకరించుము అని ఆదేశించాను.

(సిర్రుల్ ఖిలాఫా ఉర్దూ అనువాదం, అరబి పంక్తులు. ప్రచురణ నజారత్ ఇషాఅత్ , పుట 190-194 అనుబంధం)

మొత్తానికి ఎందుకు వారితో యుద్ధం చేయవలసి వచ్చింది. ఎందుకు వారందరితో ఇలా వ్యవహరించవలసి వచ్చింది? అనే ఆంశాన్ని చూసినచో అందుకు కారణం వీరు యుద్ధాన్ని ప్రకటించారు. ముసల్మానులను బలవంతముగా యుద్దానికి రెచ్చగొట్టారు. వారు యుద్ధం చేయడమే గాకుండా ముసల్మానులపై దౌర్జన్యం కూడ చేశారు. వారి ప్రాంతాలలో ఉన్నటు వంటి ముసల్మానులపై అక్కడ ప్రజలు దౌర్జన్యం చేశారు.

హజ్రత్ అబూబకర్ రజి రెండవ లేఖను సేనాధిపతులకు వ్రాసారు. వాటి సంఖ్య 11, ఆ సేనాధిపతుల పేర్తను ప్రస్తావించడం జరిగింది. ఆ లేఖ ఈ విధముగా

ఉన్నది.

బిస్మిల్లా హి(ర్రహ్మా ని(ర్రహీం: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా అయినా అబూబకర్ నుండి ఫలాన వ్యక్తి కొరకు ఈ ఆదేశం జారి చేయబడుతుంది. వారు వారిని ముసల్మానుల సైన్యంతో ధర్మభ్రష్టతను అవలంభించు వారితో యుద్ధం చేయుటకు సాగనంపినప్పుడు అనగా సేనాధిపతి పేరును లిఖించడం జరిగింది. వారు ఆ సేనాధిపతికి కఠినమైన ఆదేశాలను జారి చేశారు. వారు అనగా సేనాధిపతులు బాహ్యముగా, అంతర్గతముగా అల్లాహ్ నిష్టాపరతను ఎంచుకోవాలి. వారికి శక్తి సామర్థ్యములు ఉన్నంత వరకు వారిని అల్లాహ్ విషయంలో ప్రయత్నించమని, ప్రజలతో జిహాద్ చేయమని ఆదేశించడమైనది. ఎవరైతే అల్లాహ్‌ను వీడినారో, ఇస్లాంను వదిలివేస్తూ షైతాన్ ఆకాంక్షల వెనుక నడుస్తున్నారో ముందుగా వారందరికి సత్యనిదర్శనాన్ని చూపాలి. వారికి ఇస్లాం సందేశాన్ని అందించాలి. ఒకవేళ వారు స్వీకరించినచో వారితో యుద్ధం చేయకుండా ఆగిపోవాలి. ఒకవేళ వారు స్వీకరించనిచో వారిపై వెంటనే దాడి చేయాలి. ఎంతగా అనగా వారు నిస్సహాయులై ఆయుధాలను పడవేయాలి. ఆ తరువాత వారికి వారి హక్కులను, బాధ్యతలను గూర్చి తెలియజేయండి. వారిపై ఉన్న బాధ్యతలలో నుండి కొంత సేకరించండి. వారికి హక్కులను వారికి చెల్లించండి. వారికి ఎలాంటి అవకాశాన్ని కల్పించకండి. అనగా వారు యుద్ధానికి సిద్ధమైయ్యి ముసల్మానులపై దాడిచేయునంత అవకాశాన్ని కల్పించకండి. ముసల్మానులు తమ శత్రువులతో యుద్ధం చేయకుండా అడ్డుకునేంత అవకాశాన్ని ఇవ్వకూడదు. ఒకవేళ వారు ఎంత చెప్పిన వినడం లేదని ముసల్మానులు గ్రహించినచో వారితో యుద్ధం చేయకుండా ఉండకూడదు. ఈ ఆదేశాలు ఆయా సేనాధిపతులకు ఇచ్చారు. వారు ఆయా ప్రాంతాల ప్రజల గూర్చి ఎక్కువగా అవగాహనకల్గియున్నారు. కావున ఎవరైతే వైభవోపేతుడైన అల్లాహ్ ఆదేశాన్ని స్వీకరిస్తారో, అతని పట్ల వినయ విధేయతలను ప్రదర్శిస్తారో వారి అంగీకారాన్ని స్వీకరించండి. వారికి న్యాయబద్ధమైన మార్గాల ద్వారా సహాయాన్ని అందించండి. ఎవరైతే ముందుగా అంగీకరించి తరువాత అల్లాహ్‌ను తిరస్కరిస్తారో వారితో మాత్రమే యుద్ధం చేయండి. ఒకవేళ వారు ఆ సందేశాన్ని స్వీకరించినచో వారిపై ఎలాంటి ఆరోపణ ఉండదు. అతడు దాచిపెట్టినచో దానిని గూర్చి అల్లాహ్ తాలా అతని నుండి త్వరగా లెక్కలు తీసుకొనును. ఎవరైతే అల్లాహ్ సందేశాన్ని స్వీకరించరో వారితో యుద్ధం చేయండి. వారిని హత్యచేయాలి. అలాంటి వారు ఎక్కడ ఉన్నాకూడ! లేదా ఎంత సంపన్నులైనా కూడ!. ఇస్లాంను స్వీకరిస్తున్నట్లు ప్రకటించడాన్ని గాకుండా మరేదేనిని వారు బహుమనంగా ఇచ్చినకూడ మీరు దానిని స్వీకరించకూడదు.

కావున ఎవరైతే ఇస్లాంను స్వీకరిస్తారో, అంగీకరిస్తారో వారిని మీరు కూడ స్వీకరించండి. వారికి ఇస్లామీయ బోధనలు నేర్పించండి. ఎవరైతే తిరస్కరిస్తారో అనగా ఇస్లాంను స్వీకరించిన తరువాత ఇస్లాంను వీడుతారో, ఆపై యుద్ధాలు చేస్తారో , ఇస్లామీయ బోధనలకు వ్యతిరేకముగా నడుచుకుంటారో వారికి ఇస్లాం అంటే ఏమిటో తెలియజేయండి. వాస్తవం ఏమిటో తెలియజేయండి. మీరు ముసల్మానులుగా ప్రకటించుకుంటూనే ఇస్లామీయ ప్రభుత్వానికి వ్యతిరేకముగా పోరాడడం సమంజసం కాదు. కావున అలా చెప్పిన వినకపోయినా కూడ వారితో యుద్ధం చేయండి. ఒకవేళ అల్లాహ్ తాలా వారిపై మీకు విజయాన్ని ప్రసాదించినచో వారిని ఆయుధాలతో, అగ్ని జ్వాలలతో కఠినముగా శిక్షించండి. ఆ తరువాత అల్లాహ్ తాలా ఎవరికైతే యుద్ధ సంపదను అనుగ్రహిస్తాడో దానిలో నుండి 5వ భాగాన్ని వేరుచేసి మిగిలిన దానిని పంచిపెట్టండి. ఆ 5వ భాగాన్ని మాకు పంపించండి. సేనాధిపతులందరు త్వరత్వరగా అల్లరులను, అలజడులను నివారించండి. అన్యులలో ఎలాంటి సామర్థ్యములున్నాయో తెలియనంత వరకు వారికి ఎలాంటి ప్రమేయాన్ని కల్పించకండి. బహుశా వారు గూఢచారులై ఉండవచ్చును. అనగా ఎవరినైన మీరు చేర్చుకున్నచో బహుశా వారు గూఢాచార్యం చేయవచ్చును. (సరైన విధముగా పరీక్షించిన తరువాతనే తమలో చేర్చుకొనుము) వారి వలన ముసల్మానులపై ఎలాంటి ఆపద రాకుండా చూసుకోండి. ప్రయాణంలో, గుడారాలలో ముసల్మానులతో సున్నితముగా వ్యవహరించండి. మధ్యమార్గంను అవలంభించండి. వారి మంచి చెడులను చూసుకోండి. సైన్యపు ఒక భాగానికి ఇతర భాగాల కంటే త్వరగా పని పూర్తి చేయండని ఒత్తిడిని కల్పించకండి. ముసల్మానులతో వ్యవహరిస్తున్నప్పుడు, వారితో మాట్లాడుచున్నప్పుడు నవ్వుతూ, మృదువుగా మాట్లాడండి.

(తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 258–259, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 2012)

ఇక్కడ ఉన్నటు వంటి కొన్ని విషయాలకు వివరణ్మాముగా తెలియపర్చవలసి ఉంది. కాని ఇక్కడ వివరముగా తెలుపలేదు. అందువలనే కొన్ని సందర్భాలలో ఇస్లాంను గూర్చిన చెడు అభిప్రాయం వెల్లడించడం జరుగుతుంది. దీనిని గూర్చి గత జుమా ప్రసంగంలో కూడ నేను తెలిపాను. ధర్మభ్రష్టతలను ఎంచుకున్న వారందరు యుద్ధానికి తెరలేపారు. యుద్ధం కోసం ఏర్పాట్లు చేసుకున్నారు. కేవలం యుద్ధం చేయడమే గాకుండా వారి వారి ప్రాంతాలలో ఉన్నటు వంటి ముసల్మానులపై దౌర్జన్యం చేశారు. వారిని చిత్రహింసలకు గురిచేశారు. హత్యచేశారు, కాల్చివేశారు. వారి ఇళ్ళను తగలబెట్టినారు. ముసల్మానులను కూడ కాల్చివేశారు. వారి దుశ్చర్యలను చూసిన తరువాతయే హజ్రత్ అబూబకర్ రజి తప్పకుండా వారి నుండి ప్రతీకారం తీర్చుకోవాలని నిశ్చయించుకున్నారు. ఆపై వారిని ఆ విధముగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ లేఖను పొందుపర్చినట్లుగా ఆ విధముగానే వారిని శిక్షించడం జరిగింది. ఎందుకనగా ప్రతీకారం తీర్చుకొను విషయంలో పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అల్లాహ్ తాలా ఆదేశాలేమనగా, శత్రువులు వ్యవహరించిన విధముగానే వ్యవహరించవలెను. కాని ఈ విషయాన్ని గూర్చిన వివరణ మరొక చోట ఈ రచయితయే అనగా డాక్టర్ అలీ ముహమ్మద్ సేలాబి గారు ఈ విధముగా కూడ పేర్కొన్నారు. అందులో ధర్మభ్రష్టులను, తిరుగుబాటు దారులను అగ్నికి ఆహుతి చేయవలెను. మరల వారు ఈ విధముగా వ్రాసారు: ఇతరులను అగ్నికి ఆహుతి చేసి శిక్షించడం సరికాదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనమేమనగా, ఇన్నన్నార లా యుఅజ్జిబు బిహా ఇల్లల్లాహు అనగా అగ్నికి ఆహుతి చేసి శిక్షించడం కేవలం దేవుని పని. కాని ఇక్కడ శత్రువులను కాల్చిచంపమని ఎందుకు ఆదేశించారనగా, ఆ దుష్టులు విశ్వాసులను కాల్చితో చంపారు. కావున ఇది కేవలం ప్రతీకారం మాత్రమే.

(సయ్యదినా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారి శైలి. పుట 293, మక్తబల్ ఫుర్ఖాన్, ముజఫర్ ఘడ్, పాకిస్తాన్)

ఈ పుస్తకంలోనే హజ్రత్ అబూబకర్ రజిగారి ఆ లేఖను గూర్చి ప్రస్తావించుతూ ఈ విధముగా కూడ వ్రాయబడింది. అనగా ఎవరైతే తిరిగి ఇస్లాంను స్వీకరించకుండా తిరస్కరిస్తారో, ఆపై ధర్మభ్రష్టత్వంపైనే నిలకడగా ఉంటారో వారందరు యుద్ధవీరులుగానే భావించబడుతారు. కావున వారిపై దాడి చేయడం తప్పనిసరి. వారిని హతమార్చవలెను లేదా వారిని కాల్చిచంపవలెను.

(సయ్యదినా హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి వ్యక్తిత్వం మరియు వ్యవహారి శైలి. పుట 293, మక్తబల్ ఫుర్ఖాన్, ముజఫర్ ఘడ్, పాకిస్తాన్)

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు. ఎప్పుడైతే మిమ్ములను బాధించడం జరుగుతుందో అందుకు అనుగుణముగానే వారిని కూడ అనగా శత్రువులు మిమ్ములను ఏ విధముగా బాధించారో అదే విధముగా వారిని కూడ శిక్షించాలి. ముందుగా గత జుమా ప్రసంగంలో తెల్పినట్లుగా తిరుగుబాటు దారులు ఇప్పుడు కూడ నేను చెప్పాను . తిరుగుబాటు దారులు ముసల్మానులను కాల్చి చంపారు. వారిని అతి క్రూరముగా చంపిన నేరానికి గురైనారు. ముసల్మానులను మంటలలో పడవేశారు. వారి ఇళ్ళకు నిప్పు అంటించారు. వారి భార్యపిల్లలను కాల్చి చంపారు. వారి శరీర అవయవాలను కోసివేశారు. కావున హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తాలా అన్‌హు గారు కూడ ఆయా దుష్టులను ఆ విధముగానే శిక్షించమని ఆదేశించారు. ఎవరైతే ముసల్మానుల పట్ల ఇలాంటి చర్యలకు పాల్పడ్డారో వారందరిని ఆ విధముగానే శిక్షించారు.

మొత్తానికి ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్. రమజాన్ మాసంలో బహుశా ఇతర అంశాలతో కూడిన జుమా ప్రసంగాలు కూడ రావచ్చును. కావున సమయం పట్టవచ్చును. కాని ఎప్పుడు ఈ అంశంపై జుమా ప్రసంగం జరిగిన కూడ ఈ ప్రస్తావనను గూర్చి వివరముగా తెలుపెదను.

సమాప్తం

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

**ముందు మీ మేదడులో నుండి మీ ధర్మానికి చెందిన, మీ సిద్ధాంతాలకు చెందిన, మీ వ్యక్తిత్వానికి చెందిన, మీ కుటుంబానికి చెందిన అన్ని రకాల కుంగుబాటులను దూరం చేసుకోండి. మీ పట్ల మీరు ఒక నమ్మకాన్ని ఏర్పర్చుకోండి. ఆ తరువాత మీ 5 పూటల నమాజ్‌లలో ఇందుకోసం అల్లాహ్ తాలాతో దుఆలు చేయండి. మీరు ఆరోగ్యవంతులుగా ఉండడం కోసం దుఆ చేసుకోవడానికి ఒక సజ్దాను లేదా ఒకటి రెండు రకాతులను ప్రత్యేకించుకోండి. అప్పుడు అల్లాహ్ తాలా మీకు మార్గదర్శకం చేస్తాడు. ఇవియే గాకుండా దరూద్ షరీఫ్ ఎక్కువగా పఠించండి. ఆపై లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహిల్ అలియ్యిల్ అజీం అనే దుఆను సాధ్యమైనంత వరకు చదవండి.**

26 జూన్ 2021వ తేదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దక్షిణ యు.కే కు చెందిన (13-15 సంవత్సరాల వయస్సు గల) నాసరాతుల్ అహ్మదియ్యులతో ఆన్‌లైన్ ద్వారా భేటిని నిర్వహించారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు టేలిఫోర్డ్‌లోని ఇస్లామాబాద్ కు చెందిన తమ కార్యాలయంలో ఈ భేటి కోసం ఆసీనులైనారు. కార్యక్రమంలో 370 మంది నాసరాతుల్ అహ్మదీయులు మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్ నుండి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణంతో ప్రారంభమైనది. ఆ తరువాత నాసిరాతుల్ అహ్మదియ్య సభ్యురాళ్ళకు హుజూర్ అన్వర్ ను కొన్ని ప్రశ్నలు అడుగే అవకాశం లభించినది.

ఒక నాసిర హుజూర్ అన్వర్ గారిని " ఇస్లాం ధర్మము మహిళకు సమానమైన హక్కును కల్పిస్తున్నప్పుడు కొన్ని ప్రాంతాలలో ఆ హక్కు ఎందుకు అమలు కావడం లేదు?" అని అడిగింది.

హుజూర్ అన్వర్ ఈ విధముగా సమాధానం ఇచ్చారు: అన్ని ప్రాంతాల మరియు అన్ని సమాజాల బాధ్యత మనపై లేదు. స్త్రీలు, పురుషులు ఇరువురు సమానమే, కావున ముసల్మానులు మహిళలకు సమానమైన హక్కును ఇవ్వాలని ఇస్లాం బోధిస్తుంది. ఇరువురు హక్కులకు ఒక హద్దు కూడ ఉన్నదని ఇస్లాం తెల్పుతుంది. కాని కొన్ని హక్కులు మాత్రం భిన్నముగా ఉంటాయి. అంతమాత్రమునే అది మహిళల హక్కులను కాలరాయాడం కాదు. అందుకే నిజమైన ఇస్లామీయ సమాజంలో స్త్రీ, పురుషులకు, బాలబాలికలతో సమానంగా వ్యవహరించడం జరుగుతుంది. అలా వ్యవహరించనిచో వారు ఇస్లామీయ బోధనలనుసరిగా అనుసరించడం లేదని అర్థం.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: నేటి కాలపు సమాజాలు, అభివృద్ధి చెందిన దేశాలు మేము పురుషులకు మరియు స్త్రీలకు సమానమైన హక్కులను కల్పిస్తున్నామని ప్రకటిస్తుంటారు. కాని ఉద్యోగ పరంగా చూసినచో స్త్రీ పురుషులను చూసినచో ఇరువురికి ఒకే విధమైన సమాన హక్కులను కల్పించడం లేదు. పరిహారం విషయంలో చూసిన, ఒకవేళ పురుషుడికి, స్త్రీకి ఒకే విధమైన ఉద్యోగాన్ని ఇచ్చిన కూడ మహిళలకు పురుషుల జీతం పరంగా తక్కువగా ఇస్తుంటారు. ఇది వారి ప్రధానమైన సమానత్వం. ఇస్లాం ఇలాంటి అన్ని రకాల ప్రధానమైన సమానత్వాలను వ్యతిరేకిస్తుంది.

మరొక నాసిరతుల్ అహ్మదియ్య హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిని ఈ విధముగా ప్రశ్నించారు. తమ అభిప్రాయాలనే వెల్లడించడానికి భయపడునట్టి, ప్రజలు తమను పద్ధతి రహిత, అజ్ఞాన సమాజికులుగా భావిస్తారో అని భయపడునట్టి సమాజంలో మేము మా విశ్వాసాన్ని ఎలా కాపాడుకోగలము?.

హుజూర్ అన్వర్ ఇలా సమాధానం ఇచ్చారు: మొదటి విషయమేమనగా మీలో మీ పట్ల చులకన భావం ఉండకూడదు. ఒకవేళ మీరు ఇస్లాంను విశ్వసించినచో, మీ ధర్మమే సత్యమైన ధర్మమనే నమ్మకం మీకు ఉన్నచో, ఈ ధర్మాలలో ఇది చివరి ధర్మమని, ఎంతో శ్రేష్ఠమైన ధర్మమని, పూర్వ ప్రవక్తలు ప్రవచించిన బోధనలను ఏకం చేసిన సంపూర్ణమైన గ్రంథమని మీరు భావించినచో మీలో ఎన్నడు చులకన భావం కలుగకూడదు. రెండవ విషయమేమనగా ప్రాపంచికత కోసం ప్రాకులాడే ఈ ప్రజలు మీ ధర్మ విషయాలను గూర్చి వినడానికి ఏ మాత్రం ఆసక్తిని కనబర్చరు. అలాంటి వారికి బలవంతంగా ఎందుకు వినిపించాలి? కొంత మంది మంచి వారిని చూడండి. వారితో నెమ్మదిగా మాట్లాడండి. అతడు అల్లాహ్ మరియు అతని ధర్మం మరియు సిద్ధాంతాలను గూర్చి వినడానికి సిద్ధముగా ఉన్నారి గ్రహించినచో ఆ తరువాత మీరు వారికి నిజమైన ఇస్లాం బోధనలను గూర్చి తెలియపర్చండి.

మరల హుజూర్ అన్వర్ హితబోధ చేస్తూ ఇలా అన్నారు: ఇస్లాం ధర్మమే అన్నింటికన్న గొప్ప ధర్మమని, ఇతర ధర్మాల కన్న మంచిదని ఎప్పుడు కూడ అనాలోచితముగా ఎవరితో మాట్లాడకూడదు. వాస్తవానికి మనం ఇస్లాం ధర్మం గొప్పదని నిరూపించగలము. కాని ఇతరుల ముఖముపై ఈ విషయాన్ని చెప్పి వారిని ఆందోళనకు గురి చేయవలసిన అవసరం ఏమియు లేదు. అన్యులు మీతో ధర్మమును గూర్చి మాట్లాడాలనుకున్నప్పుడు మీరు వారికి ఇస్లాం పక్షంలో ఆధారాలను చూపవచ్చును. వారిని మతము, దైవ ఉనికి మరియు ప్రవక్తలు అలైహిముస్సలాంలను గూర్చిన సిద్ధాంతాలు, విధివిధానాలు తెలుపవలెను. ఆ తరువాత నెమ్మది నెమ్మదిగా మరియు విజ్ఞతతో స్నేహ పూర్వకమైన వాతవరణంలో మీరు వారితో మాట్లాడవచ్చును. అప్పుడు వారు మీ మాటలను వింటారు. ఇలా గాకుండా మీరు పద్ధతి లేకుండా మాట్లాడినచో ఖచ్చితముగా వారు మిమ్ములను సంస్కారహీనులని, అజ్ఞానులనే అంటారు. అందుకే వారి ముఖముపైనే వారికి చెప్పకుండా విజ్ఞతతో వారికి నచ్చజెప్పాలి.

మరొక బాలిక హుజూర్ అన్వర్ గారిని ఇలా ప్రశ్నించినది: ఒకవేళ తోటి విద్యార్థులు స్కూల్‌లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను దూషించినచో, హుజూర్ (అ) సహజ మరణాన్ని అసత్యకథనాలతో చిత్రీకరించి ఆరోపణలు చేస్తున్నచో ఏమి చేయాలి?.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా సమాధానం ఇచ్చారు. వ్యతిరేకులు ఇలాగే వ్యవహరిస్తుంటారు. మీకు ఈ విషయం ఎలా తెలిసింది? అని మీరు వారిని అడగండి. అదే విధముగా వారితో నేను మీ గురించి, మీ తల్లిదండ్రుల గురించి, మీ సోదరసోదరీమణులను గూర్చి, మీరు కోరుకునే వారిని గూర్చి మీ కంటే ఎక్కువ అవగాహనను కల్గియుండగలనా? అని అడగండి. కావున వారిని గూర్చి మీరు నా కంటే ఎక్కువ తెలుసు అని మీరు ఎలా చెప్పగలరు? అని అడగండి. ఇలాంటి విధానమును మనం అనుసరించాలని చెప్పడం జరిగింది. అందుకే వారు వారి ఇష్టము వచ్చినట్లు వ్యవహరించ వచ్చును. వారి బుద్ధులు వారితోనే ఉంటాయి.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: వీరు ఎలాంటి వారనగా!, ఎప్పుడు ఏదో విధముగా అసభ్యకరముగా దూషిస్తూనే ఉంటారు. వారు అహ్మదియుల విషయంలో పాకిస్తాన్‌లో అహ్మదియ్య ముసల్మానులు ముసల్మానులే కారని చట్టం చేయలేదా?. ఇలాంటి వారి నుండి మనం ఎలా మంచిని ఆశించగలము?. అందుకే ఆందోళన చెందవలసిన అవసరం లేదు. మీకు మీ మతమును గూర్చి చారిత్రాత్మక పరిజ్ఞానం ఉండాలి. అప్పుడే వారు అబద్ధం పలుకుచున్నారని తెలుస్తుంది. ఎలాంటి దిగులు చెందకుండా వారు చెప్పుచున్నది అబద్ధం అని మీరు వారికి చెప్పండి. అవి కేవలం వారి ముల్లాల కల్పిత కథనాలు అని తెలుపండి.

మరొక బాలిక హుజూర్ అన్వర్ ను ఈ విధముగా ప్రశ్నించింది. కొన్ని సందర్భాలలో చిన్న పిల్లలు వారి తల్లిదండ్రులు చెప్పిన మాటలను ఆచరించరు. ఆ తరువాత వారి తల్లిదండ్రులు చెప్పిన మాటలు తమ మంచికే అని అర్థం అవుతుంది. ఇలాంటి తప్పులు జరుగకుండా ఉండడానికి ఏమి చేయాలి?.

హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: మీరు స్వయముగా తల్లిదండ్రులు అయిన తరువాత మీకు తెలుస్తుంది. అవి మీకు మంచిని చేయు మాటలని అర్థమవుతుంది. అందుకే ఏ విషయంలో తొందరపడి నిర్ణయాలు తీసుకోకూడదు. మీ తల్లిదండ్రులు మీకు ఏదైన పని చెప్పినచో మీరు ముందుగా చిరాకు పడకుండా మీరు ఆ విషయాన్ని గూర్చి ఆలోచించాలి. వారు ఎందుకు చెబుతున్నారు అని పరిశీలించాలి. ఆపై తమను తాము ప్రశ్నించుకోవాలి. వారు మీకు చెప్పిన పని వలన లేదా విషయం వలన మీకు ప్రయోజనం జరుగుతుందా? లేదా? అని చూసుకోవాలి. ఈ విధముగా మీరు తెలివిగలవారిగా, అవగాహన కల్గిన వారిగా మారాలి. ఇప్పుడు మీకు 12,13,14,15 సంవత్సరాల వయస్సు ఉంటుంది. కావున ఈ వయస్సులో మీకు మీ తల్లిదండ్రుల మాట విన్నచో కల్గే ప్రయోజనాలు, ఒకవేళ

వినినచో జరిగే నష్టాలను గూర్చిన అవగాహన ఉండాలి. ఒకవేళ మీకు వారి హితబోధనలలో ఏమైన అనుమానాలు ఉన్నచో మీరు మీ తల్లిదండ్రులను మరల అడిగి చూడండి. మీకు అర్థమయ్యేటట్లు చెప్పడం కూడ మీ తల్లిదండ్రుల బాధ్యత.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు: మీరు ఏ పని చేయాలనుకున్నా ముందుగా ఒకటికి రెండుసార్లు ఆలోచించాలి. అదే విధముగా తిరస్కరించడానికి ముందు కూడ ఆలోచించాలి. ఓర్పుతో పని చేసుకోవాలి. ఈ విషయం నాకు అర్థం కావడం లేదు నేను ఏమి చేయాలి దేవుడా?. ఒకవేళ ఈ పని చేయడం వలన నాకు ప్రయోజనం జరుగనున్నచో తప్పకుండా నాకు అందుకు కావలసిన అవగాహనను ఇవ్వుము, అందుకు అనుగుణముగా నడుచుకొను భాగ్యమును కూడ ప్రసాదించుము అని మీరు అల్లాహ్ తాలాతో దుఆలు చేయాలి. ఇలా మీలో శ్రేష్టత వస్తుంది. ఏ పని చేయాలన్న ముందుగా ఒకటి రెండు సార్లు ఆలోచించండి. తుది నిర్ణయం తీసుకోవడానికి ముందు కూడ అల్లాహ్ తాలాతో దుఆ చేయండి.

మరొక బాలిక ఈ విధముగా అడిగింది: ప్రత్యేకించి సమాజంలో ఎదురయ్యే ఒత్తిడి మరియు ఆందోళనల సమయంలో మేథస్సు ఆరోగ్యవంతముగా ఉండడం కోసం ఎలాంటి దుఆలు చేయాలి?.

హుజూర్ అన్వర్ ముందుగా ఇలా సమాధానం ఇచ్చారు: ముందు మీ మేదడులో నుండి మీ ధర్మానికి చెందిన, మీ సిద్ధాంతాలకు చెందిన, మీ వ్యక్తిత్వానికి చెందిన, మీ కుటుంబానికి చెందిన అన్ని రకాల కుంగుబాటులను దూరం చేసుకోండి. మీ పట్ల మీరు ఒక నమ్మకాన్ని ఏర్పర్చుకోండి. ఆ తరువాత మీ 5 పూటల నమాజ్‌లలో ఇందుకోసం అల్లాహ్ తాలాతో దుఆలు చేయండి. నేటి కాలంలో ఉన్నటు వంటి చెడుల నుండి మిమ్ములను కాపాడు శక్తిని ప్రసాదించమని దుఆ చేయుటకు ఒక సజ్దాను ప్రత్యేకించుకోండి. అన్నిటి కంటే ఉత్తమమైన మార్గమేమనగా మీరు మీ 5 పూటల నమాజ్‌లలో ఇందుకోసం దుఆలు చేసుకోండి.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: మీరు ఆరోగ్యవంతులుగా ఉండడం కోసం దుఆ చేసుకోవడానికి ఒక సజ్దాను లేదా ఒకటి రెండు రకాతులను ప్రత్యేకించుకోండి. అప్పుడు అల్లాహ్ తాలా మీకు మార్గదర్శకం చేస్తాడు. ఇవియే గాకుండా దరూద్ షరీఫ్ ఎక్కువగా పఠించండి. ఆపై లా హౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహిల్ అలియ్యిల్ అజీం అనే దుఆను సాధ్యమైనంత వరకు చదవండి. ఈ దుఆ యొక్క అర్థాన్ని కూడ గుర్తుంచుకోండి. పదే పదే చదవండి. ఎక్కువగా అస్తఘ్ఫిరుల్లాహ్‌ను కూడ చదవండి. అట్టి దుఆ యొక్క నిగూడ అర్థాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నించండి. ఈ దుఆ మిమ్ములను చెడుల నుండి కూడ కాపాడుతుంది. మీలో ఒక నమ్మకాన్ని పెంచుతుంది.

మరొక బాలిక హుజూర్ అన్వర్ గారిని ఈ విధముగా ప్రశ్నించింది. కులతత్వం అనేది నేడు సాధారణమై పోయింది. ఈ కులతత్వం నుండి ఎలా బయట పడగలం?.

హుజూర్ అన్వర్ ఇలా సమాధానం ఇచ్చారు: ఈ కులతత్వం ఎందుకు పుట్టుకొచ్చింది?. మీరు చప్పట్లు కోట్టాలనుకున్నచో ఒక చేతి ద్వారా ఇది సాధ్యం కాదు. మీరు రెండు చేతులను ఉపయోగించవలసి ఉంటుంది. అందుకే ఇరు వర్గాల వైపు నుండి లోటుపాటులు ఉన్నాయి. కొందరు పశ్చిమ దేశాల వైపు ప్రస్థానం చేసి వస్తుంటారు. వారు ఈ సమాజంలో ఉన్నప్పటికి ఈ సమాజంతో కలసిపోలేక పోతారు. అంతేగాకుండా ఇతర అనేక కారణాలు కూడ ఉన్నాయి. మరో విషయం ఏమిటనగా వారు పనులు కూడ చేయాలనుకోరు. ఒకవేళ వారు పనులు చేసినా కూడ పన్నులు సరిగా చెల్లించరు. ఇక్కడి ప్రాంతీయ ప్రజల నుండి తమను తాము దూరంగా ఉంచుకుంటారు. అప్పుడు ఇక్కడి ప్రాంతీయ ప్రజలు వారిని చూసి వీరు మన సమాజంలో ఒదిగిపోవడం లేదు, పైగా మన ప్రభుత్వం మా నుండి పన్నులను సేకరించి కల్పించే ప్రయోజనాలను పొందుతున్నారని తెలుసుకున్నచో వారికి ఈ విషయం కోపాన్ని తెప్పిస్తుంది. ప్రస్థానం చేసి వచ్చేవారి పట్ల ద్వేషాన్ని కల్గియున్న నాయకులు ప్రజలను ప్రస్థానం చేసి వచ్చిన వారికి వ్యతిరేకముగా రెచ్చగొడుతారు. ఈ విధముగా సామాజిక ఆంతర్యం, కులపిచ్చి ఏర్పడి, పెరుగిపోతుంది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెలిపారు: ఒకవేళ ప్రస్థానం చేసి వచ్చిన వారు స్వయముగా ప్రాంతీయ సమాజంలో ఒదిగి పోవడానికి ప్రయత్నించినచో వారు ప్రాంతీయ ప్రజల అనుమానాలను దూరం చేసిన వారు అవుతారు. సమాజంలో ఒదిగి పోవడం అనగా ప్రాంతీయ ప్రజలు ఏ దుస్తువులను ధరిస్తే ఆ దుస్తువులను ధరించడం గాని, క్లబ్‌లకు వెళ్ళడం గాని, మధ్యం సేవించడం గాని కాదు. మీరు మీ ఉత్తమ గుణగణాలను కోల్పవడం అంతకన్న కాదు. ఒకవేళ వలస ప్రజలు ఆయా ప్రాంతాల ప్రజలకు ప్రయోజన కారిగా ఉన్నారని, ఆయా దేశ ప్రగతిలోపాలు పంచుకుంటున్నారనే నమ్మకాన్ని కల్పించినచో, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో తమ వంతు భాగాన్ని వేయుచున్నచో ఆయా ప్రాంతీయ ప్రజలు ఇలాంటి ప్రశ్నలను సందించరు. అదే విధముగా మనం ప్రాంతీయ ప్రజలతో కలసిమెలసి ఉన్నచో, సంభాషణలు జరిపినచో వారి అనుమానాలన్నియు దూరమైపోతాయి.

అహ్మదియ్య ముసల్మానులు తమ సిద్ధాంతాలను ఇక్కడి ప్రాంతీయ ప్రజలకు అర్థమయ్యేటట్లు చేసినచో మరియు వలస ప్రజలు మంచి నడవడికను నడిచి చూపినచో ఈ ప్రాంతీయ విభేదాలు, కుల తత్వంను అధిగమించుటలో సహాయం లభించవచ్చును అనే ఆంశంను గూర్చి హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు. మీ స్నేహితురాళ్ళకు మేము కూడ ఈ దేశంలో ఒక భాగమని, ఏ దేశంలో నివసిస్తున్నామో ఆ దేశ అభ్యున్నతికి పాటు పడడం, ఆ దేశాన్ని ప్రేమించడం కూడ మా విశ్వాస భాగమే అని చెప్పండి. దేశాన్ని ప్రేమించడం కూడ విశ్వాసంలోని ఒక భాగమే అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని, అందుకే మేము మేము నివసిస్తున్న ఈ దేశాన్ని అంతగా ప్రేమిస్తున్నామని కూడ చెప్పండి. ఇందుకోసం మీరు కష్టపడవలసి ఉంటుంది. ప్రతి విషయాన్ని గూర్చి మీ స్నేహితులకు వివరముగా చెప్పండి. వారితో కలసి మెలసి ఉండండి. కాని మీరు గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయమేమనగా, మీ సద్గుణాలను, మీ ధార్మిక బోధనలను, మీ విశ్వాసాలను ఎన్నడు మర్చిపోకూడదు.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 20 ఆగష్టు 2021)

---

(1వ పేజి తరువాత) అవతరించ వలసిన సంపూర్ణ ధర్మశాస్త్రము అవతరించకుండ ఉండేదా? అనే ప్రశ్న ఇక్కడ తలెత్తుతుంది. అందుకు సమాధానమేమనగా, ఇది కేవలం ఇదొక అపోహ మాత్రమే. వాస్తవాన్ని చూసినచో ప్రజలు విభేదించకుండా ఉండేవారు కాదు. పైగా ఆ బోధనలు అవతరించకుండా అడ్డుకునేవారు కాదు. ఒకవేళ అలాంటి ఏదైన పరిస్థితి ఏర్పడినా కూడ అందుకు అల్లాహ్ తాలా ఈ విధముగా సమాధానమును ఇచ్చాడు. అనగా లౌ కాన ఫిల్ అర్జి మలాఇకతున్ య్యమ్షూన ముత్మిన్నీన ల నజ్జల్నా అలైహిం మ్మినస్సమాఇ మలకన్ రసూల (బనీ ఇస్రాయీల్) ఒకవేళ ప్రపంచంలో అందరు దేవదూతలే ఉన్నచో అనగా అందరికి అందరు పుణ్యాత్ములుగా ఉన్నచో మేము వారిలోని ప్రతి ఒక్కరిపై మా వాఖ్యములను అవతరింపజేసేవారు. అనగా ఆ స్థితిలో ఆయా జాతుల వైపు ఒక ప్రవక్తను అవతరింపజేయకుండా అందరికి ప్రవక్తుత్వ స్థాయిని కల్పించేవారు. ఫలితముగా తిరస్కరణ, అవిశ్వాసము వంటి చర్యలే ఉండేవికావు. కాని వాస్తవానికి చూసినచో ప్రపంచంలో అందరు పుణ్యాత్ములు కాలేదు. అదే విధముగా అల్లాహ్ తాలా కూడ ప్రవక్తల పరంపరను ముగించలేదు.

హుదన్ వ రహ్మతన్ ల్లిఖౌమిన్ యూమినూన్ లో పేర్కొనబడిన రెండవ ఆంశమేమనగా ఎవరైతే విభేదిస్తారో వారి విభేదాలను నీవు పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా దూరం చేయుము. ఉన్నటు వంటి విశ్వాసుల ప్రగతికి, అభ్యున్నతికి వారు కరుణించబడుటకు ఖుర్‌ఆన్ మజీద్‌ను ఆధారం చేయుము.

(తఫ్సీరే కబీర్, సంపుటి 4, పుట 189, ప్రచురణ 2010, ఖాదియాన్)

---

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| అహ్‌దీస్ బోధనలు | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు నవయువకులు చెడు మార్గాల నుండి తమను తాము కాపాడుకోవాలని పిలుపునిస్తూ చేసిన హితోపదేశాల కూర్పు:

అనువాదం :" ఓ విశ్వాసులారా! షైతాన్ అడుగు జాడలో నడవకుము, షైతాన్ అడుగు జాడలో నడుచువారు షైతాన్ పాపముల, అయిష్ఠ విషయాల ఆజ్ఞలను ఇచ్చునని తెలుసుకొనవలెను. అల్లాహ్ అనుగ్రహము, కనికరము మీపై లేనిచో ఎన్నటికి మీలో నుండి ఎవరు పవిత్రులుగా ఉండరు. కాని అల్లాహ్ కోరువానిని పవిత్రునిగా చేయును. అల్లాహ్ అధికముగా ప్రార్ధనలను వినువాడు, సర్వజ్ఞుడు. (అన్నూర్)

అల్లాహ్ తాలా ఈ సూక్తిలోనే కాకుండా అనేక సూక్తులలో మానవజాతిని షైతాను అడుగు జాడలలో నడవకుము, దానిని నుండి తమను తాము కాపాడుకొనుము అని హెచ్చరించడమైనది. షైతాన్ అల్లాహ్ యొక్క అవిధేయుడైనందు వలనే ఈ విధముగా ఆదేశించడమైనది. అల్లాహ్ తాలా ఆదేశాలకు భిన్నంగా నడుచుకుంటుంది, దానిలో తిరుగుబాటు తత్వం గలదు. అల్లాహ్ తాలా పట్ల అవిధేయతను ప్రదర్శించు షైతాన్, అల్లాహ్ ఆదేశాలకు భిన్నంగా నడుచుకొను షైతాన్ తనను అనుసరించే వారికి కూడ తాను అనుసరించుచున్న విధానాన్నే నేర్పును. ఫలితంగా షైతాన్ నరకంలో ఇంధనంగా మారడమేగాకా తనను అనుసరించుచున్న వారిని కూడ నరకానికి ఇంధనంగా బలిచేయును. నిన్ను అనుసరించు వారందరిని నేను నరకంలో వేయుదును, నరకమే వారి స్థావరం అగునని అల్లాహ్ తాలా షైతాన్‌కు విడమర్చి చెప్పెను. వాటిని వివరించి, అల్లాహ్ తాలా మరల ఈ విధముగా తెలుపెను. షైతాన్ మీ ప్రమాధకరమైన శత్రువని తెలపిన కూడ మీకు అర్ధం కావడం లేదా? అందుకే ఆ శత్రువు నుండి దూరముండుము.

కొందరు ఏ విధముగా ఉన్నారనగా వారికి ధర్మము గూర్చి ఏ మాత్రం చింతన లేదు. పైగా వారికి స్వర్గం, నరకం అనే వాటి పట్ల ఏ మాత్రం అవగాహణ లేదు. వారికి దేవుని పైనే విశ్వాసం లేదు. అటువంటి వారికి ధార్మక విషయాలు అర్ధం కావు. వారు కూడ అర్ధం చేసుకొనుటకు ప్రయత్నించరు. ఒకవేళ ఈ దేశస్తులలో ఏవరైన ఇస్లాం గూర్చి తెలుసుకున్నచో వారు కేవలం నామమాత్రముగా, పఠణ పరంగానే తెలుసుకొందురు. అదికూడ మాకు ధర్మము గూర్చి, ఇస్లాం గూర్చి తెలుసునని చెప్పుకోవడం కోసం తెలుసుకొందురు. వాస్తవానికి వారి విజ్ఞానం కేవలం పుస్తకాల వరకే, నామమాత్రనికే పరిమితమై ఉంటుంది. మరి కొందరు పవిత్ర ఖుర్‌ఆన్‌లో లోపాలుగాని, సమాజానికి భిన్నమైన బోధనలు గాని ఏమైన ఉన్నాయా? అనే కోణంతో పఠించెదరు. ఈ విధముగా ఇస్లాంను గూర్చి వివరములు సేకరించెదరు. కాని ఆ బోధనలతో, అందులో గల శ్రేష్టలతో ఎలాంటి ప్రయోజనం పొందరు. వారు షైతాన్ చేతిలో నుండి బయటపడుటకు, దేవునిని అన్వేషించుటకు శ్రద్ధచూపరు. ఇలాంటి వారే షైతాన్‌ను అనుసరించువారు. కాని వీరిలో కొందరు విశ్వాసులమని ప్రకటించు కొనుచు షైతాన్ అడుగు జాడలో నడుచువారు కూడ గలరు. లేదా అవివేకంతో కొన్ని దుష్కార్యములు చేపట్టి లేదా అల్లాహ్ తాలా ఒడిలోకి చేరుటకు పూర్తిగా ప్రయత్నించనందున షైతాన్ అడుగు జాడలో నడుచెదరు లేదా నడుచువారగుదురు. అందువలనే అల్లాహ్ తాలా ఈ సూక్తిలో షైతాన్ అడుగుజాడలో నడవకుము అని హెచ్చరించుచున్నాడు. అంతేగాకా విశ్వాసులకు మేము విశ్వసించినాము, ఇస్లాంను స్వీకరించినాము కావున మేము ఎలాంటి అందోళన చెందవలసిన అవసరం లేదని మీరు భావించకుడు అని జాగ్రత తెలుపుచున్నాడు, మేము షైతాన్ దాడుల నుండి బయట పడినాము, షైతాన్ ను అనుసరించడం లేదని వారు భవించెదరు. అలా భావించకుము. ఎందుకనగా గతంలో వలే నేడు కూడ మీకు షైతాన్‌తో అంతే ప్రమాదం గలదు. ఏ విధముగానైతే ఒక అవిశ్వాసి షైతాన్ చేతికి చిక్కునో అదే విధముగా ఒక విశ్వాసి కూడ షైతాన్ చేతికి అతి సునాయాసంగా చిక్కు అవకాశం గలదని అల్లాహ్ తాలా తెలుపుచున్నాడు. ఈ విధముగా అతడు అవిశ్వాసిగా కూడ మారవచ్చును. అందువలనే విశ్వాసులందరు తమను తాము షైతాన్‌నుండి రక్షించుకొనుటకు ఎల్లప్పుడు అల్లాహ్ తాలా సహాయంను ఆర్జించవలెను.

మానవులను మోసం చేయు, వారిలో అధికులను నా అనుసరణలో నడిపించుకునే అవకాశంను కల్పించినచో నేను వారిని అనేక విధాలుగా, అనేక మార్గాల ద్వారా ప్రధమ దినము నుండే ఆదము సంతానంను సత్కార్యముల నుండి దూరం చేయుచు వారిని మార్గ భ్రష్టులను చేయుదునని అనుమతి పొందినది. అంతేగాకుండా అనేకులు నన్నే అనుసరించెదరని చాలెంజ్ కూడ చేసినది. కావున పై విధముగానే మనము ప్రతి రోజు ప్రపంచములో చూస్తూనే ఉన్నాము. అంతేగాకా విశ్వాసిగా ప్రకటించునే వారు కూడ షైతాన్ అడుగుజాడలలో నడుచుచున్నారు. కాని వాస్తవానికి ఈ విషయంలో అల్లాహ్ తాలా ఎన్నొ జాగ్రతలు నేర్పెను. ఎన్నో సార్లు హెచ్చరించెను. ఉదా॥ పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పెను,"వమన్ యక్తులు మోమినన్ ముత అమ్మిదన్ ఫజజాఉహు జహన్నమ్" (అన్నిసా:94). ఎవరైన ఒకరు ఒక విశ్వాసిని పొరపాటున కూడ హతమార్చినచో అందుకు ప్రతిఫలంగా అతడు నరకంనకు ఇంధనమగును. కాని నేడు ముస్లిం ప్రపంచములో ఏమి జరుగుచున్నది?, పరస్పరం ఒకరినొకరు హతమార్చుకుంటు షైతాన్ అడుగు జాడలోనే నడుచుచున్నారు. అంతేగాకుండా అనవసరమైన ఉగ్రవాద దాడులతో సమూహాలకు సమూహాలుగా సాధారణ జనులను హతమార్చుచున్నారు. ఇవన్నియు షైతాన్ పనులే. నరకంనకు తీసుకవెళ్ళు పనులే. వాస్తవానికి ఇవన్నియు షైతాన్ ప్రలోభాలకు బానిసలుగా మారి స్వర్గం సాధించవలెననే ఉద్దేశముతో చేయుచున్న పనులే. ఒకవైపు షైతాన్ ఈ పనులు చేసినచో స్వర్గంను పొందేదరని భోధించుచున్నది. కాని అల్లాహ్ తాలా ఈ పనులు చేసినచో స్వర్గంనకు బదులు నరకంనకు వెళ్ళేదరని తెలుపుచున్నాడు. ఎందుకనగా మీరు షైతాన్ అడుగుజాడలోనే నడుచున్నారు.

కావున అల్లాహ్ తాలా విశ్వాసులకు తెలుపునది ఏమనగా: ఎక్కడనైన మీరు షైతాన్‌ను అనుసరించుచున్నారా?, చిన్న చిన్న విషయాలను దిక్కరించుచు షైతాన్ అడుగుజాడలలో నడవడవం లేదు కదా? పెద్ద పెద్ద పాపములు చేసి షైతాన్‌ను అనుసరించడం లేదు కదా?అని తమపై ఎల్లవేళల దృష్ఠిని కేంద్రికరించుకొవలెను. నేను తెల్పినట్లు కేవలం ఉగ్ర దాడులు చేయువారే, హత్యలు చేయువారే షైతాన్‌ను అనుసరించు చున్నారని భావించకూడదు. ఎందుకనగా మానవుడు చిన్న చిన్న దైవాదేశాలను పాటించకుండా ఉన్నచో షైతాన్ వైపే మ్రొగ్గు చూపుచున్నాడని అర్ధం. అందుకే చాలా జాగ్రతలు పాటించవలెను. ఒక స్వఛ్ఛమైన విశ్వాసిగా మారుటకు చాలా జాగ్రతలు తీసుకోవలసి యుండును. షైతాన్ ప్రలోభాలకు గురి చేయు విధానాన్ని, షైతాన్ మానవునిపై దాడులు చేయు విధానాన్ని సాధారణ మానవుడు అర్ధం చేసుకోలేడు. లేదా షైతాన్ మానవున్ని ప్రలోభాలకు గురి చేయునప్పుడు, చెడు వైపు ప్రోత్సహించునప్పుడు, అల్లాహ్ తాలా ఆదేశాలకు అవిధేయులుగా మార్చునప్పుడు, మీరు అవిధేయతను చూపుమని, అల్లాహ్ నుండి దూరం ఉండుమని, ఈ ఈ చెడులను ఆచరించుమని బాహ్యటంగా ప్రోత్సహించదు. అది కేవలం సత్కార్యములనే మాయలో పడవేసి చెడులవైపు దారి మళ్ళించును. అల్లాహ్ ఆదేశానుసారం నడుచుకోకుండా ఆదామ్‌ను దూరం చేసినప్పుడు కూడ షైతాన్ సత్కార్యముల వేష దారణ దరించి వచ్చెను.

చెడులు ఏ విధముగా వ్యాపించును, ఈ చెడులు ఏవిధముగా అంచలంచలుగా వ్యాపించుచు ఒక పెద్ద భాగాన్నే ఆవహించును అనే విషయాలను గూర్చియే నేను పఠించిన సూక్తిలో వివరించడమైనది. మానవుడు షైతాన్‌ను అనుసరించు చున్నప్పుడు, ఒక అడుగు తదుపరి మరో అడుగు వేస్తున్నచో చెడులను

**వర్తమాన ఖలీఫా వాఖ్యములు**

**"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**
**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)**

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్
SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA

ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

వ్యాపింప జేయుచున్నారని అర్థం. ప్రారంభములో ఒక చెడు చాలా సాధారణంగానే కనిపించుతుంది. లేదా ఈ చెడు నాకు గాని, నా సమాజానికి గాని ఏవిధముగా నష్టమును కల్గిస్తుందని మానవుడు భావించును. కాని ఇది ఒకరి నుండి మరొకరి ద్వారా సమాజ మంతయు వ్యాపించినప్పుడు లేదా అనేకులు ఈ చెడులను చేయుచున్నప్పుడు లేదా చెడు జరుగుచున్నప్పుడు దానిని నివారించకుండా చూస్తున్నప్పుడు, లేదా సమాజానికి బయపడి అది చెడు అని చెప్పలేనప్పుడు, లేదా చెడును గూర్చి చర్చించినచో ప్రజలు ఏమి అంటారో అని మనోధైర్యం కోల్పోయినపుడు, నిశబ్దముగా నునప్పుడు, స్వాతంత్రము పేరుతో సమాజంలో చెడు పేరుక పోయినను, ప్రభుత్వం కూడ అలాంటి వారికి వెన్ను దన్నుగా ఉన్నప్పుడు, ఈ చెడులు వ్యాపించుచున్నాయని అర్థం.

ఉదా॥ ఈ సమాజపు ప్రజలకు బాహ్యంగా చెడుగా కనిపించు అతి చిన్న అంశం పరదా, పరదా వలన మహిళల హక్కులు నేల రాలునని వారు భావించెదరు. ఈ సమాజంలో పరదాకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా సంభాషించు కోవడంను చూస్తూంటాము. వారి దృష్టిలో ఇలా చెర్చివచుకోవడం తప్పుకాదు. అందువలనే వారు పరదా విషయంలో శాసనపరమైన ఆదేశ అవసరం ఉండకూడదని వాదించెదరు. కొందరు యువతులు ఇతరులు ఏవిధముగా భావించుకొందురో అనే భావన వలన, స్నేహితులు ఇష్టపడుదురో, లేదో అని, లేక పాఠశాలలో, కాలేజిలలో తోటి విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏమనుకొంటారో అని మనోధైర్యం కోల్పోవడం వలన పరదాను పాటించుటలో నిర్లక్ష్యం వహించెదరు. ఇది చాలా చిన్న విషయం, నీవు ఈ ఆదేశాన్ని పాటించనంత మాత్రమున నీ శీలానికి వచ్చు నష్టం ఏమిటని, సమాజంలో ఇతరులతో మాటలు పడడం కన్న పరదాను, చున్ని, స్కార్ఫ్‌ను వీడుము, పర్వాలేదు, నీకు ఏమి కాదని, ఇతర పనులన్ని నీవు ఇస్లాం బోధనలకు అనుగుణంగానే ఆచరించుచున్నావు కదా? అని షైతాన్ వారిని ప్రోత్సహించును. కాని ఆ సమయంలో పరదాను వీడు మహిళలకు, యువతులకు ఈ ఆదేశంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో గలదనే విషయం జ్ఞప్తికి రాదు. మహిళల గౌరవం పరదా పరమైన దుస్తువులలోనే గలదు. మరియు మహిళల గౌరవ మర్యాదలు నిషేధిత పురుషుల నుండి దూరం ఉండుటలోనే గలదు. పరదాపై అభ్యంతరం వ్యక్తం చేయు పురుషులకు మా ఇష్టాను గుణంగా మేము నడుచు కొనుచున్నాము, మా పరదాలను వీడుమని మా స్వాతంత్రమును హరించే హక్కు మీకు ఎక్కడిదని, మాకు నచ్చిన దుస్తువులు దరించే హక్కు మాకు గలదని నోటిని మూయించే సరైన సమాధానం నిచ్చు అహ్మదీయ మహిళలు, యువతులు కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేడు కూడ ఈ సమాజంలో గలరు. కాని కొన్ని ప్రాంతాలలో అహ్మదీయులై యుండి కూడ నేటి సమాజంలో పరదా పాటించడం, చున్ని వేసుకోవడం, స్కార్ఫ్‌ను దరించడంను కష్టముగా భావించి, అవమానంగా భావించేవారు కూడ గలరు, అల్లాహ్ తాలా ఆదేశాన్ని పాటించకపోవుటలో భిడియం పడవలెను కాని అతని ఆదేశాన్ని పాటించుటలో భిడియం పడకూడదని తల్లి దండ్రులు వారి పిల్లలకు బాల్యంనుండే నేర్పవలెను.

లేనిచో ఈ విధముగానే యువకులలో స్వాతంత్రపు సమాజం వలన అనేక చెడులు వారికి తెలియకుండానే వారిలో ప్రవేశించును. యువత ఒక సారి చెడుకు అలవాటు పడినచో నెమ్మదిగా వారిలో ఒక్కొక్క చెడు చోటు చేసుకొనుచు పోవును. ఆ విధముగా వారు చెడుకు అలవాటు పడిపోవుదురు.

కావున షైతాన్ దాడులను నుండి కేవలం రక్షించుకోవడమే గాకుండా, ఆ దాడులకు దీటుగా సమాధానం నిచ్చు విధముగా ఒక పటిష్టమైన కార్యచరణను గృహాలలోనే రూపొందించుకోవాలి. షైతాన్ ప్రేమను ప్రేమగా భావించి, దానిని మీలో ప్రవేశింప జేసుకొనకుము. అంతేగాకుండా అనుక్షణం క్షమాపణలు కోరుకుంటు అల్లాహ్ తాలా ఆశ్రయంనకు చేరుకోనుటకు ప్రతి అహ్మదీయుడు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలాయే మనకు షైతాన్ నుండి పూర్తి రక్షణను కల్పించును. కావున భ్రష్టుపట్టిన నేటి కాలంలో క్షమాపణలను వేడుకొనుచు మానవుడు అల్లాహ్ తాలా రక్షణలోకి వచ్చుటకు ప్రయత్నించవలెను. ఎందుకనగా ప్రాశ్చాత్తాపం వలనే మానవుడు చాలా సులువుగా అల్లాహ్ తాలా ఆశ్రయంలోకి చేరుకోవచ్చును.

ఏ మానవుడు కూడ తెలిసి తెలిసి పాపములు చేయవలెనని తలచడు. తనకు నష్టము వాటిల్లుతుందని తెలిసి కూడ మానవుడు అదే పనిని ఆచరించడం ప్రకృతి విరుద్దచర్య. ఒక స్వచ్ఛమైన విశ్వాసునికి అల్లాహ్ తాలా ఏది మంచిది? ఏది చేడ్డది? అని ముందుగానే వివరించి తెలుపడం జరిగినది. కావున అల్లాహ్ తాలా బోధనలను అనుసరంచి ఏవి సత్కార్యములు, ఏవి దుష్కార్యములు అని గ్రహించి సత్కార్యములను ఆచరించుటకు, దుష్కార్యముల నుండి దూరం ఉండుటకు మానవుడు ఎల్లవేళల ప్రయత్నించాలి. అల్లాహ్ తాలా ఆశ్రయంలో ఉన్నంత వరకు, అతని రక్షణలో ఉన్నంత వరకు ఎలాంటి నష్టమును చేకూర్చలేనని షైతాన్‌కు ముందునుండే తెలుసు. అందువలనే షైతాన్ సురక్షితంగా ఉన్న మానవున్ని ఆ రక్షణ వలయం నుండి బయటకు తీసుకవచ్చి తనను అనుసరించునట్లుగా కుట్రలు పన్నును. అల్లాహ్ తాలా రక్షణ వలయం నుండి బయటకు తీసుక వచ్చుటకు షైతాన్ ముందుగా సత్కార్యముపు ప్రలోభాలు చూపుతు ఒక విశ్వాసిని బయటకు తీసుక వచ్చును. లేదా సత్కార్యముల ఆశను చూపి ఒక విశ్వాసుడిని అల్లాహ్ తాలా ఆశ్రయం నుండి బయటకు తీసుకవచ్చును. కొన్ని సందర్భాలలో సత్కార్యముల పేరుతో, మరి కొన్ని సందర్భాలలో మానవత దృక్పథం పేరుతో, మరి కొన్ని సందర్భాలలో ఇతరులకు సహాయం చేయు పేరుతో స్త్రీ, పురుషుల మధ్య పరిచయాలను పెంచుతుంది. ఆ పరిచయాలే తరువాతి కాలంలో చెడు కార్యకలాపాలకు దారి తీయును. అందువలనే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహ యజమాని లేని సమయంలో ఆయా గృహాలకు వెళ్ళుటను కూడ వారించిరి. అందుకు గల కారణంను వారు (స) ఈ విధముగా తెల్పరి: నరాలలో రక్తం ప్రవహించినట్లు మానవుని శరీరంలో కూడ షైతాన్ ప్రవహించును. ( సునన్ తిర్మిజి, కితాబ్ (రిజా, బాబ్ మా జాఆ ఫీ కరాయత దుఖూలు అలల్ ముఘ్యాత్ హదీస్ నం: 1172) ఈ ఆదేశంలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక న్యాయబద్దమైన ఉపదేశంనిచ్చిరి. అది ఏమిటనగా అన్యులు స్వాతంత్రముగా కలుసుకోకూడదు. ఎందుకనగా తద్వారా షైతాన్ తన దుష్ప్రభావంను చూపుటకు అవకాశం లభిస్తుంది.

స్వేచ్ఛ పేరుతో యువతి, యువకులు ఏకాంతంలో కలసుకోవడం, కలసి మేలసి తిరగడంను ఇచట తప్పుగా భావించరు, కావున నేటి ఈ సమాజంలో తమను తాము రక్షించుకొనుటకు అహ్మదీయులందరు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసుకోవలెను.

కేవలం తెలివి తక్కువ యువతి, యువకుల వలనే చేడులు వ్యాపించడం లేదు, కొంత మంది వివాహితులు స్వేచ్ఛ, స్నేహం పేరున ఒకరి గృహాలకు మరొకరు ఎలాంటి అడ్డు అదుపు లేకుండా వస్తూ, పోతూ ఉండడం వలన కూడ చెడులు వ్యాపించుచున్నాయి. తద్వారా కుటుంబాలకు కుటుంబాలే కూలి పోవుచున్నాయి. అందువలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించు బాగ్యమును అల్లాహ్ తాలా మనకు కల్పించి, వారి ద్వారా మనకు ఇస్లాం బోధనల వాస్తవాలను వివరింపజేసి మనపై చాలా ఉపకారం చేసినాడు. కావున అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను ఏ విధముగా కూడ అనుమానించకుండా వాటిని తూచ తప్పక పాటించాలి.

నేటి కాలంలో చేడులను ప్రేరేపించుటలో టి.విలు, ఇంటర్నెట్‌లు ముందంజలో ఉన్నాయి, అనేకుల గృహాలను మనము పరిశీలించినచో చిన్నల నుండి పెద్దల వరకు ఉదయం సమయానుసారం ఫజర్ నమాజ్‌ను సలుపలేకపోవుటకు కారణం చూసినచో వారు అర్థరాత్రి వరకు టి.విలు చూస్తూండడం లేదా ఇంటర్నేట్‌పై కూర్చోని ఉండడమని తెలుస్తుంది. వారి ప్రోగ్రాములను చూస్తూనే ఉంటారు.

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka. E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ అశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

అందువలన వారు ప్రా:త కాలమునే నిద్రలేవడం జరుగదు. పైగా ఇటువంటి వారికి కనీసం ఉదయం నమాజ్‌కు మేల్కొనాలి అనే ఆలోచన కూడ రాదు. ఈ రెండు సాధానలు మానవున్ని ఎంత బద్ధకస్తున్ని చేస్తున్నాయంటే, కేవలం ఒకటి, రెండు సార్లు నమాజ్‌లను వృధా కావడమే గాకా అర్ధరాత్రి వరకు ప్రోగ్రాములను చూడడం, ఇంటర్నేట్‌ను వాడడం వారికొక వ్యసనంగా మారడం వలన ప్రతి రోజు వారి నమాజ్‌ల వృధా అవుతూనే ఉన్నాయి. వారు ఉదయం నమాజ్ కొరకు మేల్కొనలేక పోవుచున్నారు. ఇలాంటి వారికి ఉదయం మేల్కొనడం కష్టతరం అవుతుంది. మరికొందరు ఫజర్ నమాజ్‌కు ఏమాత్రం ప్రాధాన్యత నివ్వరు కూడ గలరు.

ఇస్లాం మూల స్థంభాలలో నమాజ్ ఒక్కటి. దానిని క్రమం తప్పకుండా అన్ని వేళలో సల్పవలెను. యుద్ధ సమయాలలో, బాధలలో, అనారోగ్యముగా ఉన్నాకూడ తప్పక చదువవలెను. అవసరమైనచో కూర్చొని సలుపవలసి వచ్చినను, పడుకొని సలుపవలసి వచ్చినను తప్పకుండా సలుపవలెను. యుద్ధ సమయాలలో, ప్రయాణంలో నమాజ్ యొక్క రకాతులను తగ్గించి చదువుకొనుము. మొత్తమునకు తప్పకుండా నమాజ్‌ను సలుపవలెను. సాధారణ వేళలలో పురుషులందరు సామూహికంగా మస్జిద్‌లలో, మహిళలు నిర్ణయిత సమయానికి నమాజ్‌లను తప్పకుండా సలుపవలెను. కాని షైతాన్ ఒక ప్రపంచపు కార్యపు ఆశను చూపి ప్రజలను నమాజ్‌నుండి దూరం చేయుచుచున్నది, అదియేగాకా అనేక ప్రోగ్రాంలపై కార్యాక్రమాలు చూపు ఇంటర్నెట్‌యే కాకుండా అప్లికేషన్స్, ఫోన్ లేదా ఐపాడ్ లాంటి మొ॥ సాధనాల ద్వారా షైతాన్ చెడులలో పాల్గొనునట్లు చేస్తుంది. వాటి ద్వారా ముందుగా ఆకర్షించుకొనుటకు మంచి మంచి ప్రోగ్రాములను చూపించడం జరుగుతుంది. ఆ తరువాత చెడు ప్రోగ్రాములు, మానవ విలువలను దూరం చేయు కార్యక్రమాలను చూపించడం జరుగుతుంది. అనేక గృహాలలో అశాంతి నెలకొనుటకు గల కారణం, పురుషులు పనులను వీడి అర్ధ రాత్రుల వరకు టి.వి.లో, ఇంటర్నేట్‌లో పనికిమాలిన కార్యక్రమాలను చూస్తూ ఉండడం, భార్య, పిల్లల హక్కులను నెరవేర్చక పోవడం. ఫలితంగా ఆయా గృహాలలోని బాలబాలికలు కూడ వారి వలే తయారు అవుతున్నారు. వారు కూడ అదే విధముగా ఆచరించడం నేర్చుకొనుచున్నారు. అందుకే అహ్మదీయ గృహస్తులు ఈ వ్యాదులన్నింటి నుండి తమను తాము రక్షించుకోనుటకు ప్రయత్నించ వలెను.

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విశ్వాసులను షైతాన్ భారి నుండి రక్షించవలెనన్న అవేధన అధికంగా ఉండేది. అందుకే షైతాన్ భారి నుండి రక్షించుటకు వారు (స) వారి అనుచరులకు దు:ఆలు నేర్పించేవారు, ఆ దు:ఆలు చాలా సంక్షిప్తముగా అర్థవంతముగా ఉండేవి. ఒక అనుచరుడు ఈ విధముగా ఉల్లేఖించెను. వారు (స) మాకు ఈ దు:ఆను నేర్పించిరి. ఓ అల్లాహ్! మా హృదయాలలో ప్రేమను పుట్టించుము, మమ్ము సంస్కరించుము, మమ్ము క్షేమంగా చూడుము, మమ్ము అంధాకారంలో నుండి వెలుగులోకి తీసుక రమ్ము, మమ్ము అంతర్గత, బహిర్గత వాంచనల నుండి రక్షించుము. మా కొరకు మా చెవులలో, మా కన్నులలో, మా భార్య, పిల్లలలో శుభములను ప్రసాధించుము. మాపై నీ కరుణను పదే పదే కురుపించుము. నిశ్చయముగా నీవే ప్రాయశ్చిత్తంను స్వీకరించువాడవు, మరియు పదే పదే అనుగ్రహములను కురుపించువాడవు, మమ్ము నీ బహుమానములపై కృతజ్ఞతలు తెలుపువారిగా, మరియు వాటి ద్వారా శ్రేయస్సును పొందువారిగా, మా దు:ఆలను స్వీకరించుటకు అర్హులను చేయుము. ఓ అల్లాహ్! మాపై నీ అనుగ్రహములను పరిపూర్ణం చేయుము.

(సునన్ అబూదావూద్, కితాబుస్సలాత్, బాబ్ తష్‌హద్ హదీస్ 969)

ప్రపంచపు చెడు ఉత్సాహాల నుండి కాపాడుటకు, మరియు అన్ని రకాల చెడులనుండి రక్షించుటకు, షైతాన్ దాడుల నుండి రక్షింపబడుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మనకు నేర్పిన దు:ఆ ఇది. నేడు కూడ ప్రపంచములో విహారయాత్రల పేరుతో అనేక రకాల చెడు కార్యక్రమాలకు తెర లేపు చున్నారు. కావున ఎప్పుడైతే మానవుడు చెవులలో, కండ్లలలో శుభములు వర్షింపుమని దు:ఆ చేయునో, మరియు శాంతిని పొందుటకు, అంధాకారం నుండి ఉషోదయం వైపు వచ్చుటకు దు:ఆ చేయునో, బార్య హక్కులను నెరవేర్చుటకు దు:ఆ చేయునో, సంతానము మొత్తము కంటికి చల్లదనం నిచ్చునట్లు తీర్చిదిద్దుమని దు:ఆ చేయునో అప్పుడే చెడులనుండి, కామ వాంచల నుండి మానవుడు స్వయంగా దూరం కాగలడు. ఈ విధముగా షైతాన్ భారి నుండి ఒక కుటుంబము నంతయు ఒక విశ్వాసి కాపాడినవాడగును.

కావున మనం ప్రయాణించుచున్న ఈ యుగంలో కేవలం ఇది ఒక దేశ పరిస్థితియే గాకుండా ప్రపంచ దేశాల పరిస్థితులన్నియు ఈ విధముగానే యున్నవి. మీడియా కూడ మనలను పరస్పరం సామీప్యలను చేసినది, దురదృష్టం ఏమిటనగా సత్కార్యములో మనలను సామీప్యలను చేయకుండా షైతాన్ అడుగు జాడలలో నడుచుటకై సామీప్యలను చేసినది. ఇలాంటి పరిస్థితుల నేపధ్యంలో ప్రతి అహ్మదీయుడు అనుక్షణం తనను తాను పరీలించుకోవలసిన అవసరం ఎంతైన గలదు. అల్లాహ్ తాలా మనకు ఎం.టి.ఏ ను అనుగ్రహించెను, అల్లాహ్ తాలా మన ఆధ్యాత్మిక విజ్ఞాన వికాసాలకై ఒక వెబ్‌సైట్‌ను కూడ అనుగ్రహించినాడు. ఒకవేళ మనము మన శ్రద్ధను వీటిపై మళ్ళించినచో మన శ్రద్ధ ఎల్లప్పుడు వీటిపైనే యుండును. వీటి ద్వార మనము అల్లాహ్ తాలా సామివ్యంను పొందు వారమగుదుము. మరియు షైతాన్ నుండి రక్షించబడిన వారమగుదుము.

ఆనందము కొరకు కొద్ది సమయం కార్యక్రమాలను చూడదలచినచో తల్లిదండ్రులు బాధ్యత వహిస్తు తమ పిల్లలకు సంస్కార వంతమైన కార్యక్రమాలను దగ్గరుండి చూపించాలి. ఎప్పుడైతే సంస్కార రహిత కార్యక్రమాలు, మానవీయ విలువలకు అతీతమైన కార్యక్రమాలు వచ్చునో వెంటనే పిల్లలను వాటి నుండి దూరం ఉండునట్లు జాగ్రత పడాలి. అవి కేవలం సంస్కారహీనతను, దుష్కార్యములను నేర్పించడమే గాకుండా అల్లాహ్ తాలా నుండి దూరం చేయును. కావున అహ్మదీయ గృహస్తులలోని ప్రతి ఒక్కరు ప్రతి వారం కనీసం ఎం.టి. ఏ ద్వారా జుమా ప్రసంగమునైన వినవలెననే ఒక దృఢ నిశ్చయమును , మరియు ప్రతి రోజు ఒక గంటపాటు ఎం.టి.ఏ లోని ఇతర కార్యక్రమాలను చూడవలెననే సంకల్పమును తప్పకుండా ఏర్పర్చుకోవాలి. ఏ ఏ గృహాలలో ఈ ప్రణాళికను అనుసరించుచున్నారో, అల్లాహ్ తాలా అనుగ్రహం వారి వారి గృహాలలో కురుయుటను మనము చూస్తుంటాము. కుటుంబమంతయు ధర్మము వైపు ఆసక్తిని చూపించడం జరుగుతుంది. పిన్న వయస్కులు కూడ ధర్మమును నేర్చుకొనుచున్నారు. పెద్ద వయస్కులు కూడ ధర్మమును నేర్చుకొనుచున్నారు. ఈ విధానమును ఆచరించు వారికి ప్రాపంచిక ప్రయోజనాలతో పాటు షైతాన్ నుండి విముక్తి కూడ లభించును. అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందుటకై ఆసక్తిని కనబర్చెదరు.వారి గృహాలలో శాంతి నెలకొనును. అంతేగాకా ఆయా గృహాలలో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాతో చేసిన దు:ఆల శుభములు కూడ వారికి లభించును.

ఒక తల్లి "నా కుమారుడు 17 సంవత్సారాల వరకు మంచిగానే ఉండేవాడు, నమాజ్‌ను సమయాను కూలంగా చదువేవాడు, జమాఅతి కార్యక్రమాలలో ముందుండేవాడు, కాని పెరిగి పెద్దవాడైన తరువాత కొద్ది స్వాతంత్రము లభించినందున అతని మిత్రుల కారణంగా ధర్మము నుండియే దూరమైనాడు" అని తన ఆవేధనను వ్యక్త పర్చుచు నాకు లేఖ వ్రాసినది. ఒక వయస్సుకు చేరుకున్న తరువాత పిల్లలపై పరిసరాల ప్రభావం తప్పకుండా పడుతుందనడం కూడ వాస్తవమే. కాని తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారికి మంచి చెడులను గూర్చి విడమర్చి చెప్పినచో, గృహ పరిసరాలను ధార్మిక భావాలతో నింపనిచో ఇలాంటి పరిస్థితులే ఎదురవును. నేను తెల్పినట్లు నేటి కాలంలో అల్లాహ్ తాలా ప్రపంచ పరంగా ఒకవేళ ఆనంధపు సామాగ్రిని ఏర్పాటు చేసినను వాటిలోనే క్రమ శిక్షణకు అనుగుణమైన సామాగ్రిని కూడ ఏర్పాటు చేసినాడు. ఒకవేళ వీరందరు ఏకమై వాటిని తిలకించినచో, వాటి నుండి ప్రయోజనంను పొందినచో, పిల్లలకు వారి గృహాలలో ఒక ప్రాధాన్యత గలదనే భావన కల్గినచో పిల్లలు ఏనాడు కూడ గృహాలను వీడి బయటకు వెళ్ళుటకు, చెడు సహావాసాలు చేయుటకు ప్రయత్నంచరు. అలాంటి వారికి బయట ఎలాంటి ప్రశాంతత లభించదు, కేవలం వారి గృహాలలోనే వారికి మనశ్శాంతి లభిస్తుంది.

పిల్లలను మస్జిద్‌కు పంపించడం, వారి వారి సంస్థ కార్యక్రమాలలో పాల్గొనునట్లు చేయడం కూడ తల్లిదండ్రుల బాధ్యతయే,

ఇచట నేను ఉపశాఖల వారికి, జమాఅత్ వ్యవస్థ బాధ్యులకు తెలుపునది ఏమనగా, ప్రత్యేకించి ఉపశాఖల వారు వారి, వారి సభ్యుల క్రమ శిక్షణకు తగిన చర్యలు తీసుకోవలెను. చాలా ఉపశాఖలు గలవు కావున చాలా సునాయసంగా వారిని క్రమ శిక్షణలో పెంచవచ్చును. యువకుల ఉపశాఖ యువకులను, మహిళల ఉపశాఖ మహిళలను సంరక్షించు కోవచ్చును. ప్రత్యేకించి బాలలను, యువకులను పురుషుల సంస్థ, బాలికలను, యువతులను మహిళల సంస్థలు సంరక్షించుకోవలసిన అవసరం ఎంతైన గలదు. అందరిని జమాఅత్ వ్యవస్థతో పటిష్ఠంగా ఉండునట్లు

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 7. Thursday, 09 JUN 2022 Issue No. 23.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

తీర్చిదిద్దుట ఉపశాఖల అధికారుల బాధ్యత. యువకుల సంస్థ ఒక బృందంను ఏర్పాటు చేసి పరిపరి విధాల మనస్తత్వం గల వారందరని తమ సంస్థతో అనుసంధానం అవునట్లు చూసుకోవలెను.

కాని సాధారణంగా యువతుల సంస్థలో చాలా పిర్యాదులు వెల్లువెత్తున్నాయి, 15 సంవత్సరాల వయస్సు దాటిన వారందరు లజ్నా సంస్థలో చేరడం వలన అందులో వయస్సు అధికంగా ఉన్నవారు యువతులతో ప్రవర్తించే విధానం వలన వారు ధర్మము నుండి దూరం వెళ్ళకున్నను ధార్మిక కార్యక్రమాలకు దూరంగా ఉండుటకు కారణమగుచున్నారు. అందుకే బాధ్యత గల మహిళ సభ్యులందరు తమ ప్రవర్తనను యువతుల మనస్తత్వంను గెలుచుకొనునట్లుగా, సంస్థతో అనుబంధము పటిష్టం చేసుకొనునట్లుగా, మస్జిద్‌తో, జమాఅత్‌తో అనుబంధము పెంచుకొనునట్లుగా ప్రేమతో వ్యవహరించవలెను. లేనిచో షైతాన్ ఎప్పుడు, ఎక్కడ అవకాశం దొరకుతుందోనని, ఎవరు బలహీనతలకు గురి అవుచున్నారో, ఎవరికి వారి అధికారులతో తగువు ఏర్పడుతుందో, ఎవరు తన పన్నాగాలకు బలి అవుతారోనని ఎదురు చూస్తూ వారిని ఏ విధముగా తన అధీనంలోకి తీసుక రావాలని ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంటుంది.

మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినాము. ఎందుకనగా ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో షైతాన్‌ది చివరి యుద్ధము. కాని మనము మన ఆచరణల ద్వారా, అధికారుల వ్యవహార శైలి వలన మన పిల్లలను, యువకులను షైతాన్ అభిమానంను చూపించి తన ఆధినంలోకి తీసుకున్నచో షైతాన్‌కు అవకాశంను కల్పించినవార మగుదుము. ,ఇలాంటి అధికారులు పురుషు లైనను, మహిళలు అయినను వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సహాయకులు కాకుండా షైతాన్‌కు సహకరించిన వారిగా భావించబడుదురు. కావున ప్రతి అధికారుడు ముందుగా తనను తాను షైతాన్ దాడుల నుండి రక్షించుకొనుటకు, మరియు జమాఅత్ సభ్యులను కూడ రక్షించుటకు ప్రయత్నించవలెను.

కావున అల్లాహ్ తాలా మనపై కురిపించిన అనుగ్రహమును మనము అర్ధం చేసుకోవలసి యున్నది. అల్లాహ్ తాలా ప్రీతిని అర్ధం చేసుకోవలసి యున్నది. వివేకం గల ప్రతి ఒక్క అహ్మదీ యువకులు, యువతులు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యము పొందుట, అహ్మదీ గృహములలో జన్మించుట అల్లాహ్ తాలా అనుగ్రహం మరియు ఉపకారంగా భావించవలెను. ఏ మసీహ్ మౌవూద్ అవతరణను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు శుభవార్తను అందించినారో ఆ మసీహ్ మౌవూద్‌ను స్వీకరించు భాగ్యము మనకు లభించినది. వారే షైతాన్‌ను ఓడించవలసినది. అందువలనే తమ కన్న పెద్ద వారి, అధికారుల, పండితుల వ్యవహారశైలి తమను జమాఅత్ వ్యవస్థ నుండి దూరం చేయునట్లు గాకుండా షైతాన్‌ను ఓడించుటలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి సహాయకులుగా నిలుచునట్లు ఉండవలెను. అందుకొరకు అల్లాహ్ తాలాతో దు:ఆ చేయవలెను. నేను ఆలకించువాడిని, వివేకవంతుడిని మరియు పూర్తి జ్ఞానమును కల్గి యున్నవాడినని అల్లాహ్ తాలా తెలియజేయడం జరుగుతున్నది. మీలో షైతాన్ దాడులను గూర్చి ఎంత భయం గలదో నాకు తెలుసు, ఆయా దాడుల నుండి తమను తాము రక్షించుకొనుటకు మీ వంతుగా ఎంత వరకు ప్రయత్నములు చేయుచున్నారో నేను ఎరుగుదును, అందుకే నేను మీ దు:ఆలను తప్పకుండా ఆలకించెదను, కావున మీరు దు:ఆ చేయగలరు. దు:ఆ పై ప్రభావం చూపు పరిసరాల నుండి, మానవుడు షైతాన్‌కు లోంగు స్థితుల నుండి కూడ దూరం ఉండుము. అంతేగాకా దు:ఆలతో పాటు తమలో కూడ పరివర్తనమును తెచ్చుకొనుము. షైతాన్ దాడులనుండి రక్షించుకొనుటకు నీవు ఎల్లప్పుడు దు:ఆలు చేయుము.

అదే విధముగా ఏవరికైతే ధార్మిక బాధ్యతలను ప్రత్యేకించి అప్పగించ బడినవో, మరియు జమాఅత్ సభ్యుల శిక్షణ, వారికి మార్గదర్శనం చేయు బాధ్యతలు అప్పగించ బడినవో వారందరు తమ వాక్కులను, ఆచరణలను అల్లాహ్ తాలా ప్రీతి కనుగుణంగా నడుచుకోవలెను. అంతేగాకుండా అల్లాహ్ తాలాతో ప్రత్యేకంచి ఓ అల్లాహ్ ! మా వలన ఏ ఒక్కరు కూడ షైతాన్ ఒడిలో పడకుండా చూడమని, ఏ విధముగా కూడ ఏ ఒక్కరు షైతాన్ అడుగు జాడలో నడవకూడదని దు:ఆ చేయవలెను. ఇలా ప్రత్యేకించి చేయు దు:ఆలనే నేను ఆలకించెదనని, మరియు మీకు, మరియు ఏవరిపైనేతే షైతాన్ దాడులు చేయుటకు ప్రయత్నించునో వారందరికి మార్గదర్శనం చేయుదునని తద్వారా మీరందరు కాపాడబడుదురని అలా కాకుండా అల్లాహ్ తాలా సహాయ సహకారాలు లేకుండా మీరు షైతాన్ దాడుల నుండి రక్షించుకోలేరని అల్లాహ్ తాలా తెలుపుచున్నాడు. కావున మీరు అతని సహాయ సహకారముల కొరకు అన్వేషించుము.

నేను తెల్పినట్లు షైతాన్ అల్లాహ్ తాలాతో ఒకవేళ బలవంతగా నీవు నన్ను అడ్డుకోకుండా ఉన్నచో, నాకు అవకాశం ఇచ్చినచో నేను మానవ జాతిని ప్రలోభాలకు గురి చేయుదునని అందుకోసం నేను నా శాయశక్తుల ప్రయత్నించెదనని విన్నవించుకొనెను. ఆ ప్రయత్నంలో షైతాన్ ఎంత దూరం వరకు వెళ్ళుతుందో చూడుము, ఒక విశ్వాసిని ఒకవైపు వీడినను, దైవప్రసన్నత పొందిన భక్తులను కూడ అది చివరి నిమిషం వరకు తన ఆధినంలోకి తెచ్చుకొనుటకు ప్రయత్నం చేస్తున్నది. చివరికి ఆ మహాపురుషులు చనిపోతూ కూడ ఏదైన తప్పుడు పని చేసినచో బాగుండును తద్వారా అతడు నా ఆధీనంలోకి వచ్చునని షైతాన్ భావించును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక సమావేశంలో ఒకరు ఒక స్వప్నంను గూర్చి తెల్పిరి: దాంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ స్వప్నంను అంతయు వినిన తదుపరి ఈ స్వప్నం ఒక అద్భుత విషయంతో ముగుస్తున్నది తెల్పిరి. షైతాన్ మానవున్ని అనేక రకాల వేషాధారణలో మోసం చేయుటకు ప్రయత్నించును. కాని నీ ముగింపు చాలా ఉత్తమముగా ఉంటుందని అర్ధము అవుచున్నది. ఎందుకనగా నీ స్వప్నం ఒక అద్భుత ప్రాంతంలో ముగిసినది. ఏ వ్యక్తి అయితే స్వప్నంను వినిపించెనో, అతని స్వప్నం చివరికి ఒక చోట షైతాన్ దాడి చేసినను దాని నుండి రక్షించబడినట్లు యుండెను. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇలా తెల్పిరి; షైతాన్ దాడుల నుండి ఒకవేళ మానవుడు రక్షించబడుటకు ప్రయత్నించినచో అతడు తప్పకుండా రక్షించబడును. లేదా దేవుని అనుగ్రహం ఉన్నచో అతడు కాపాడబడును. మరల వారు ఒక సాధువును గూర్చి ఇలా తెల్పిరి: ఆ సాధువు మరణ దశకు చేరుకున్నప్పుడు అతని నోట వెంట ఉచ్చరించ బడిన పదాలు "ఇప్పుడు కాదు" "ఇప్పుడు కాదు". ఆ సాధువుకు సమీపంలో ఉన్న ఒక శిష్యుడు చాలా ఆశ్చర్యమునకు గురి అయ్యేను. ఆ సాధువు మరణించిన తదుపరి రాత్రింభవళ్ళు ఆ శిష్యుడు "ఇప్పుడు కాదు" "ఇప్పుడు కాదు" లోని రహస్యం ఏమిటని రోధించుచు దు:ఆ చేయసాగెను, చివరికి ఒక రాత్రి ఆ సాధువు స్వప్నంలో కనిపించగా మీరు "ఇప్పుడు కాదు" "ఇప్పుడు కాదు" అని ఎందుకన్నారు, ఆ చివరి పదాలలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించెను. అందుకు ఆ సాధువు షైతాన్ చివరి క్షణాలలో మానవునిపై దాడి చేయును. అతని తెజస్సు అయిన విశ్వాసంను లాగుకొనును. అందుకే అది తన ఆచారం ప్రకారం నా వద్దకు చేరుకున్నది. నన్ను ధర్మము నుండి దూరం చేసి మత భ్రష్టున్ని చేయాలని ప్రయత్నించినది. నేను దానిని దాడి చేయకుండా అడ్డుకున్నందుకు అది నీవు నా చేతిలో నుండి జారిపోయినావని అనసాగెను. అందుకు నేను "ఇప్పుడే కాదు" "ఇప్పుడే కాదు" అని సమాధానం ఇచ్చితిననెను. అనగా ఎప్పటి వరకైతే నేను మరణించనో అప్పటి వరకు నాకు సంతృప్తి కలుగదు. ( సేకరణ: మల్ఫూజాత్, సంపుటి 5; పుట 306, ఎడిషన్ 1985) నీ ప్రలోభాలకు నేను లోంగకపోయినను, నా ప్రాణం ఉన్నంత వరకు నీవు నీ ప్రయత్నం కొనసాగించెదవు, అందుకే ఎప్పటి వరకైతే నా ప్రాణం నా నుండి వేరు కాదో అప్పటి వరకు నేను నీ నుండి విముక్తిని పొందినానని భావించలేనని అర్ధం. సమాప్తం

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz